వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 8, జనవరి, 2023 | 16 పేజీలు

## చారిత్రక ప్రసిద్ధ ఆలయాల పర్యాటక క్షేత్రంగా పాలకుర్తి





మంత్రి దయాకర్‌రావు 16లో..

# అయోమయంలో.. సర్పంచ్‌లు

**నిధులు లేమితో సతమతం**
**వచ్చిన నిధులను నెలసరి వాయిదాల చెల్లింపుకు జమ చేసిన వైనం**
**గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి**
**నిధులు లేకపోవడంతో పారిశుద్యం, పరిశుభ్రతకు విఘాతం**

వరంగల్, ప్రభాతవార్త
2014లో తెలంగాణ ఆవిర్భవించిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి బంగారు తెలంగాణ సాధించే దిశగా అడుగులు వేసి జిల్లాలను, మండలాలను విభజించి తండాలను కూడా గ్రామపంచాయతీలుగా మార్చింది. బంగారు తెలంగాణలో భాగంగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం అవి అమలు చేయడానికి కావాల్సి న నిధులను మంజూరు చేసినప్పటికీ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ గ్రామ సర్పంచ్ అనేక



8 లో..

## సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి గెలుపు తధ్యం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
రాభోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి గెలుపు తధ్యమని బిజేపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బిజెపి పోలింగ్ బూత్ సభ్యులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, ఆపై స్థాయి నాయకుల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా హన్మకొండ హంటర్ రోడ్డు దీన్ ధయాల్‌నగర్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశంలో రావు పద్మతో పాటు

వివరాలు 8 లో..



**ప్రజలను మోసం చేస్తున్న కాలం వెళ్లదీస్తున్న కేసిఆర్**
**మాటలతో కోటలు కట్టిన, మంత్రులు ప్రజాప్రతినిధులు**
**సరల్ పోర్టల్ ప్రారంభించిన బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ.నడ్డా**

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి



16లో..

నర్సంపేట, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భలోపేతానికి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. మండలంలోని మహేశ్వరం శ్రీగురుకుల పాఠశాల శనివారం స్వర్ణోత్సవాలు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రైవేటు విద్యాలయంగా ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకొని ఎంతో మంది విద్యార్థులను

## పాఖాలయేటి చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు



16లో..

గార్ల, ప్రభాతవార్త:
తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణాశాఖ జిల్లా అధికారులు ఈఈ తానేశ్వర్, డిఈ రాజేందర్, ఏఈ అనిల్ బృందం శనివారం మండల పరిధి రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాం పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు చెక్‌డ్యాం పరిసర ప్రాంతాలను, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అనువుగా

## భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేస్తాం



16లో..

భూపాలపల్లిరూరల్, ప్రభాతవార్త
జిల్లాలో అర్హత కలిగిన భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందేలా పకడ్బందిగా చర్యలు చేపట్టామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో భూసేకరణపై గ్రామసభ నిర్వహించగా స్థానిక ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

**-అత్యంత వైభవంగా క్రీడాపోటీలు**

**-మణుగూరులో రేగా విష్ణు ట్రస్ట్ కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:





మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు ప్రారంభించి మాట్లాడారు. కనివినిఎరుగని రీతిలో ఈ క్రీడలు నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం కేసీఆర్ కప్ క్రీడలు వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30. మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.5వేలు అందజేయనున్నామన్నారు. వారం






రోజుల పాటు ఈ క్రీడా పోటీలు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. మార్చిలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానని, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తొలుత కీర్తిశేషులు రేగా విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, అశ్వాపురం జడ్పీటీసీ సులక్షణ, ఎంపీపీలు గుమ్మడి గాంధీ, రేగా కాళిక, ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి, సుధారాణి, మండల, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రాంరెడ్డి, ఆవు నర్సింహారావు, యాదగిరి గౌడ్, కవిత, పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ, షబాన, రమా, యువజన నాయకులు, క్రీడా ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రాపత్తు ఉత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలు ఆరవ రోజు గోదావరి నదీ సమీపంలో గల పునర్వసు మండపం వద్ద శనివారం స్వామివారి రాపత్తోత్సవం వైభవోపేతంగాజరిగింది. శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా పేలుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది.



## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావర, దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా పాల్వంచలోని శ్రీనివాసగిరిపై ఉన్న దేవాలయానికి సంబంధించిన రోడ్ నిర్మాణానికి స్టేజ్ 1 క్లియరెన్స్ గురించి చర్చించారు. సంబంధిత ఫైల్‌ని రీజినల్ ఆఫీస్‌కి ఫార్వర్డ్ చేయించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ చికిత్సల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన 159 చెక్కులకు గాను రూ. 60.20లక్షలు విలువైన చెక్కులను ఖమ్మం వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజలు పంపిణీ చేశారు. నేటివరకు 4055 చెక్కులకు గాను రూ. 17.10కోట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.

## గిరిజన విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:

వైద్య విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్నా తమ కుటుంబ పరిస్థితి బాగోలేదని, తమను ఆదుకోవాలని చంద్రుగొండ గ్రామానికి చెందిన వాంకుడోత్ ప్రశాంతి అనే విద్యార్థిని ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేతకు ఎండార్స్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థి ప్రశాంతి ఆర్థిక పరిస్థితులను గమనించి విద్యార్థిని తండ్రి రవి ప్రైవేట్ విద్యుత్ కార్మికుడిగా పనిచేస్తూ గుండెపోటుతో మరణించాడని, తనకు ఎంసెట్ ర్యాంకు ద్వారా డీ ఫార్మసీలో సీటు వచ్చిందని, కానీ తండ్రి



మరణం వల్ల సకాలంలో కౌన్సిలింగ్‌కు హాజరుకాలేపోయానని, బీఎస్సీ నర్సింగ్ చేసే అవకాశం కల్పించాలని కోరింది. ఇందుకు కలెక్టర్ స్పందించి సదరు విద్యార్థినిని అభినందించి మెటీరియల్‌ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు రూ.20 వేల నగదును అందించారు.

## నోటరీ పత్రాల మోసాన్ని నిరోదించాలి

**అదనపు కలెక్టర్ మదుసూదన్**

ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త :

అడ్వకేట్ నోటరీలు పత్రాల వాస్తవికతను సరైన అమలును దృవీకరించి, మాసాన్ని నిరోధించాలని అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్ శనివారం పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో అడ్వకేట్ నోటరీలతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నియమింపబడ్డారు. నోటరైజేషన్ చేస్తారని తెలిపారు. ఏ వ్యక్తి నుండి అయినా ప్రమాణం, అఫీడవిట్ తీసుకోవడానికి అడ్వకేట్ నోటరీకి అధికార ఉందని ఆయన అన్నారు. నోటరీ సంతకం చేసి సీల్, నోటరీ రిజిస్ట్రేషన్ నెంబర్ తేదీతో స్టాంప్ చేసిన తర్వాత నోటరీ చేయబడిన పత్రం పూర్తివుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అడ్వకేట్ నోటరీలు నిష్పక్షపాతంగా వ్యవహరించి నియమ, నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఓవెస్టీ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ లీగల్ సెల్ సూపరిం టెండెంట్ రమణి, లక్ష్మణ్‌రావు, అడ్వకేట్ నోటరీలు తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా విజయవంతం

**- 80కి పైగా కంపెనీలు... 7 వేలకు పైగా ఉద్యోగాల కల్పన**

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు రిబ్బన్ కట్ చేసి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించారు. అన్ని కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులకు అభినందనలు, ఉద్యోగం కోసం వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 8 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయని, దానిలో దాదాపు 7 వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారని అన్నారు. నిరుద్యోగ నిర్మూలనకై జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్‌మేళా విజయవంతం చేయడానికి, నిరుద్యోగాన్ని అరికట్టడానికి నేను వేసిన ఈ ఒక్క అడుగుకు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి, సహాయ సేవా కార్యక్రమాలు చేసకోవడానికి పట్టణ ప్రజలు మరింత సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కాంపెల్లి కనకేష్, మోదుగు జోగారావులు పాల్గొన్నారు.



# మంచానికి నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి7 ప్రభాతవార్త :

గుర్తు తెలియని వ్యక్తి మంచంపై పడుకున్న వ్యక్తి ముఖం కనిపించకుండా తువ్వాలతో తలను మంచానికి కట్టివేసి నిప్పంటించిన సంఘటన మండలంలోని చాగల్లు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. సీఐ రాఘవేందర్ కథనం ప్రకారం గ్రామానికిచెందిన సంకెళ్ల వెంకన్న అతని భార్య ఉపేంద్ర గ్రామంలోని పరపతిసంఘంలో చిట్టీలు వేసి వాటిని ఎత్తుకున్న తరువాత చిట్టీలు కట్టలేక కొందరు గ్రామస్తుల దగ్గర వారి ఇంటిస్థలం కాగితాలు పెట్టి అప్పులుతెచ్చి అలాగే వారి వ్యవసాయ భూమి అమ్ముకుని కొంతమేర అప్పులు తీర్చడం జరిగిందన్నారు. ఇంకా కొన్నిఅప్పులు ఉండగా అతని భార్య వారి ఇల్లుఅమ్మి అప్పులు కడదామని భర్త వెంకన్నతో చెప్పగా అతడు నిరాకరించాడని, గత పదిహేను రోజుల క్రితం వెంకన్న భార్య ఆమె పుట్టింటికి వెళ్లిపోగా ఇంట్లోఅతడు ఒక్కడే ఉంటున్నాడని, శుక్రవారం రాత్రి సమయంలో ఫిర్యాదు దారుడు ఇంటిముందు మంచంలో నిద్రిస్తున్న సమయంలో ఎవరో గుర్తుతెలియని



వ్యక్తి తన తలకు తువ్వాలతో మంచానికి కట్టివేసి ఇంట్లోని సామాన్లు చిందరవందరగా చేసి అతడిని హత్యచేయాలనే ఉద్దేశంతో మంచానికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు. వెంకన్న తువ్వాలను విప్పుకుని చుట్టుపక్కల వారిని లేపి ఆ మంటలను చల్లార్చడం జరిగిందని, శనివారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఎంపిటిసిని పరామర్శించిన టీపిసిసి సభ్యులు

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

ముగ్ధంపురం ఎంపిటిసి చీకటి ఒదయ్య తండ్రి గత కొన్ని రోజుల క్రితం మృతిచెందగా దశదిన కర్మకి సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పెండెం రామానంద్‌లు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంగ్రెస్ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ విజయ, సొసైటి మాజీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవి





చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

సోషల్ స్టడీస్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నారావుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పోలెపెల్లి రవితో పాటు జిల్లా కోశాధికారిగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అమంచ రవికుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోషల్ స్టడీస్ జిల్లా ఫోరమ్ సమావేశంలో మండలానికి ఇరువురు ఉపాధ్యాయులకు తగిన ప్రాధాన్యత కల్పించారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన వీరిని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రజిని, ఫ్లోరెన్స్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు సోషల్ స్టడీస్ పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామన్నారు. తమ వంతు బాధ్యతగా ఫోరమ్ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పిఎస్ టిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న నమిండ్ల చిన్నస్వామి మాదిగ అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పినా పాలకులు చేయలేదన్నారు. హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వంద రోజులు ఎస్సీ వర్తీకరణ బిల్లు ప్రవేశపెడుతామని ఆశ చూపి మోసం చేశారన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బాబుమాదిగ, చిలువేరు రాజేశ్వర్‌రావు, చిలువేరు వీరస్వామి మాదిగ, వెంకటనర్సయ్య, కొమ్మాలు, యాకయ్య, కుమారస్వామి, క్రాంతి, చేరాలు, బిక్షపతి, స్వామి, మల్లయ్య, సాంబయ్య, నమిండ్ల రాజు, నల్ల రాజు, ఐలయ్య, కొమురయ్య, వీరస్వామి, కుమారస్వామి, లక్ష్మినారాయణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు



దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఆంగ్లంలో మండల లెవల్ స్పెషల్ విజ్‌డర్ స్టోరీ స్టెల్లింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లం అంటే భయపడవద్దన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులు రవళి, రామ్‌చర్, నాగశివలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రఘు, మహేష్, మాధవరావు, కుమార్, కరంచంద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, జనవరి 7, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం కంటి వెలుగుపై ఆశాలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. అందత్వాన్ని నివారించేందుకు కంటివెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. జనవరి 18 నుండి కంటి వెలుగు ప్రారంభమవుతుందన్నారు. పలు అంశాలపై ఆశాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్విరాజ్, ఆప్తాలిక్ ఆఫీసర్ ప్రసన్న జ్యోతి, హెచ్ఇవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మేరి, ఆశాలు, జయశ్రీ, జన్ను సునిత, సరళ, నిర్మళ, శ్రీమాత, అరుణ,రమ, విజయ, రమాదేవి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

కేసముద్రం, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన భూక్య బాలాజీ (51) రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో రైలు ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందినట్లు వరంగల్ రైల్వేపోలీసు అధికారి సిహెచ్ పరశురాములు తెలిపారు. రంగాపురం గ్రామవాసి బాలాజీ శనివారం రంగాపురం రైల్వే గేటు సమీపంలో ఉన్న తన మక్కజొన్న చేనుకు వెళుతున్న క్రమంలో తాళ్లపూసపల్లి-కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా డౌన్ లైన్‌పై వెళుతున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టిందని తెలిపారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

## మండలస్థాయి ఆంగ్ల ప్రతిభా పరీక్షలో కూనూరు విద్యార్థిని ప్రతిభ



జఫర్‌గడ్, జనవరి7 ప్రభాతవార్త :

మండలంఒ శనివారం జరిగిన మండలస్థాయి ఆంగ్ల ప్రతిభా పరీక్షలో కూనూరు పాఠశాల విద్యార్థిని గుండు రవళి ద్వితీయస్థానం సాధించిందని పాఠశాల హెచ్‌ఎం ఎండి.పర్వేజ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జఫర్‌గడ్ మండలస్థాయి అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో జిల్లాకు ఎంపికైంది. ఎల్టా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మండలస్థాయి ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి జరిగిన ఈ ప్రతిభ పరీక్షలో కూనూరు విద్యార్థిని ఎంపిక కావడంపట్ల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్ ఆనందం వ్యక్తంచేశారు. ఈసంద్భంగా విద్యార్థిని రవళిని ఉపాధ్యాయులు రమేష్‌బాబు, రాజేందర్,అనిల్ అభినందించారు.

## డైరీలు ఉపాధ్యాయ వృత్తికి సూచకంగా పనిచేస్తాయి

నర్సంపేట, జనవరి 7, ప్రభాతావార్త



ఉపాధ్యాయులకు వృత్తిపరంగా డైరీలు సూచికగా పని చేస్తాయని దానిని సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఆర్డీవో సీహెచ్ శ్రీనివాసులు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఆర్‌డీవో ఎమార్సీ కార్యాలయ నందు డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శనివారం ఆవిష్కరణ ఆర్‌డీవో శ్రీనివాసులు, ఎంఇవో రత్నమాలలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, దానికి ఉపాధ్యాయుల కృషి బాగుంటుందన్నారు. ప్రభుత్వ జీవోలను తెలుపుటకు డైరీలని వాడాలన్నారు.

## బస్తీ దావఖాన పనులకు పెద్ది శంకుస్థాపన

నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త



పట్టణంలోని 7వ వార్డులో బస్తీదావఖాన పనులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ మినుముల రాజు, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఆరో వార్డు కౌన్సిలర్ రామసాయం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గందె రజిత, చంద్రమౌళి, 17వ బోడ గోలియానాయక్, 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి, వార్డు అధ్యక్షులు దొంగల సురేష్, వార్డుకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## బిట్స్‌లో ఫుడ్ ఫెస్టివల్

పరకాల, జనవరి 7, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ బిట్స్‌లో చిన్నారులకు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలోని ప్రీప్రైమరి విద్యార్థులకు ఫుడ్ ఫెస్ట్ ఏర్పాటు చేయగా తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తెలంగాణ పండగల సందర్భంగా చేసుకునే పిండి వంటలను ఇండ్లలో తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమానిన్న నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. విద్యార్థుల్లో పండుగల ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. పండగల పట్ల గౌరవం రెట్టింపు చేసేందుకు తల్లిదండ్రులు పిల్లలకు మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్పెల్ విజార్డ్ స్టోరీ బెల్లింగ్ పోటీలు

పర్వతగిరి, జనవరి 7, ప్రభాతవార్త



పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ పాఠశాల యందు మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ బెల్లింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల ప్రారంభ సమావేశంలో నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ ప్రసంగించారు. నోడల్ ఆఫీసర్ లింగారెడ్డిలు మాట్లాడుతూ ఎల్టా ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్‌టీఏ) వారు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు నేర్పించడానికి విశేష కృషి చేస్తూ ఇంగ్లీషు బాషాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అని ఈఎల్‌టీఏ వారిని కొనియాడారు. ప్రధానోపాధ్యాయులు జలీల్ మాట్లాడుతూ బాషపై పట్టు నేటి సమాజంలో ఎంతో అవసరమని చెప్పారు. ఇంగ్లీషు బాష నేర్చుకునే ప్రయత్నాన్ని నిరంతరాయంగా కొనసాగించవలిసిందిగా విద్యార్థులకు ఉద్భోధించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో చదువుల సత్యనారాయణ, శాంతికరణ్, వెంకటేశ్వర్లు, మాధవి, మోడల్ స్కూల్ కేజీబీవీ చౌటపల్లి తదితరులు పాఠశాలల నుండి గౌడ్ టీచర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

రాయపర్తి, జనవరి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్యాయ అక్రమాలను ఎండ కడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. భారతీయ జనగా పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో భాగంగా శనివారం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసిఆర్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను అక్రమాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు విరివిగా వివరించి ఎల్లవేళలా ప్రజలకు కార్యకర్తలు అందుబాటులో ఉండి వారికి సేవ చేయాలని కార్యకర్తలకు, బూత్ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు.

## పరకాలలో ప్రజాభిమానం పనిచేసేనా?

**-నాటి ఎన్నికలు వేరు...నేటి ఎన్నికల రూటే సపరేటు!**

**-నేతల్లో సార్వత్రిక ఎన్నికల గుబులు**

పరకాల-ప్రభాతవార్త



పరకాల సెగ్మెంట్ పరిధిలోని ప్రధాన నేతల్లో రాబోయే సార్వత్రిక ఎన్నికల గుబులు ఆశావాహుల్లో రాజుకుంటున్నట్లు విశదమవుతుంది. ప్రదానంగా రాబోయే ఎన్నికల్లో ప్రజాభిమానం పనిచేసేనా అని ఆయా నేతల్లో గుబులు రాజు కుంటుంది.ప్రధానంగా ప్రభుత్వ పథకాలు వలస వెళ్లిన నేతలకే కేటియించారనే ఆరోపణలు పరకాల ప్రాంతంలో అనేకం.ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ అనుమాయులకే దక్కిందని ఇటీవల అందించిన దళిత బంధు,గొర్రెల పంపిణీలతో పాటు రైతులకు వ్యవసాయ సేద్యం కోసం అందించిన ట్రాక్టర్ల పంపిణీ లోనూ వలస వచ్చిన పార్టీ నాయకులకే ఇచ్చారని అపవాదును మూటగట్టుకున్నారు.దీనిని ఆసరాగా చేసుకొని విపక్ష నేతలు సైతం ప్రజాభిమానాన్ని కూడా గట్టుకునేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం.ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో చోటు చేసుకున్న పరిస్థితులను బేరీజు వేసుకుంటూ ఆ తరహాలో ఖర్చు పెట్టడం పట్ల కూడా అంచనా వేసుకున్నట్లు తెలుస్తోంది.ఓట్లు కొనేవాళ్లు ఉన్నప్పుడు అమ్ముకోవడంలో తప్పేంటి అని కొందరు బాహాటంగానే అంటుండడం గమనార్హం.ప్రచారానికి ఇంత, ర్యాలీలో పాల్గొంటే ఇంత, మీటింగుకు హాజరైతే ఇంత అని భత్యం ఇచ్చిన క్రమంలో ఎన్నికలు ఖరీదైపోయాయని గెలిచాక ఆ నేతలు తమకు ఏమి చేయరని ఓటర్లకు సైతం తెలిపోయింది.రాజకీయ నేతలు దీపం ఉండగానే చక్కదిద్దుకొని సరిపెట్టుకోవాలన్నదే సిద్ధాంతంగా చేరుకున్నట్లు పలువురు చెబుతున్నారు.ఇది ప్రజాభిమానానికి వెనుక ఉన్న అంతర్గత రహస్యం.ఏ పార్టీకి ప్రజలకు సంపూర్ణ ప్రజాభిమానం ఉండక పోవచ్చునని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుత తరుణంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించుకునే పార్టీలు ఉన్నాయనేది సందిగ్ధమే.కాగా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే అని రాజకీయ అనుభవజ్ఞులు అంటున్నారు.

## కేసీఆర్ దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తాము

**నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి**

పరకాల, జనవరి 7, ప్రభాతవార్త



తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ప్రారంభమైన పోలింగ్ బూత్ స్థాయి కమిటీల సమ్మేళనం పరకాల పట్టణంలోని శనివారం లలిత కన్వేన్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రసంగం లైవ్‌లో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు బిజెపి నడ్డ, వర్చువల్‌గా ప్రసంగించారు. అనంతరం విజయచందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ పాలనలో ప్రజలను మోసం చేస్తూ హామీలను నెరవేర్చకుండా తెలంగాణ పదం లేకుండా పార్టీ పేరు మార్చుఉన్నారని ఆయన విమర్శించారు. కేసిఆర్ పాలనలో ప్రజలను మోసం చేస్తూ హామీలను నెరవేర్చకుండా తెలంగాణ పదం లేకుండా పార్టీ పేరు మార్చుకున్నారని ఆయన వివరించారు. కేసిఆర్, కేటిఆర్, మంత్రులు పదవవిని విమర్శించే స్థాయి లేదని, కాళేశ్వరం పేరిట లక్షల కోట్లు అప్పులు ప్రజల మీద మోసి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగులను రైతులను, దళితులను మోసం చేశారని అన్నారు. ఉచిత విద్యుత్ అంతా బూటకపు రైతులకు ఇచ్చే విద్యుత్ బిల్లులు కట్టలేక ప్రజల మీద విద్యుత్ బిల్లులు పెంచి భారం మోపారని, రైతులకు ఇచ్చే రైతు బంధు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 5000 ఇస్తే అదే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఎకరాకు ఎరువుల సబ్సిడీ ద్వారా సుమారు 20000 రూపాయల వరకు రైతులకు సబ్సిడీ ఇస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం దేశం మొత్తం ఒకే రకమైన విద్యా విధానం రాభోయే తరాలకు ఒక వరమని, ప్రపంచ దేశాల్లో శక్తివంతమైన నేతగా ప్రదాని మోడి కొనసాగుతున్నారని ఆయన కొనియాడారు. బూత్ కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధిలో కీలకమని, రాభోయే ఎన్నికల్లో గెలిచేది బిజెపి పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్ చేసిన మోసాలను ప్రజలు తెలుపుతామని ఈసందర్భంగా సూచించారు. తెలంగాణను దోచుకున్నది చాలదు అనీ దేశాన్ని దోచుకోవడానికి బీఆర్ఎస్‌పార్టీ పేరిట ముఖ్యమంత్రి కేసిఆర్ బయలుదేరాడని విమర్శించారు. కేసిఆర్ దోచుకున్న ధనాన్ని బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పైసా కక్కిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అది వారి జాగీరు... రోడ్డుమీదే దందా!

**పరకాల సౌందర్యంపై మచ్చ!**

పరకాల- ప్రభాతవార్త



పరకాల పురపాకల సంఘం పరిధిలోని ప్రధాన రహదారులు చిరు వ్యాపారుల దందాకు నిలయంగా మారాయి. రోడ్డు వారి జాగీరు అన్న చందంగా దర్జాగా ఆక్రమించి తోపుడు బండ్ల మీద వివిధ రకాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. కబ్జా చేసి పరకాల ప్రధాన రహదారులు వన్‌వే విస్తరించారు. రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశారు. దీంతో ఎదురెదురుగా వాహనాలు డీకొకుండా విస్తరణ చేశారు. అయితే ఆ ప్రధాన రహదారుల ఇరుపక్కల పాదాచార్లు నడవడానికి పాత్‌వేలు నిర్మించాల్సి ఉంది. ఆయన అధికారులు, పాలకులు ఆ దిశగా ఆలోచించకుండా మిన్న కుండి పోవడంతో డ్రైనేజి నుంచి రోడ్డు మీది వరకు చిరు వ్యాపారులు వివిధ రకాల దందా కొనసాగిస్తూ పరకాల సౌందర్య ముఖం మీద మచ్చలా మిగిలిస్తున్నారు. బస్‌స్టేషన్ సెంటర్ వద్ద రోడ్డు వెడల్పు చేసిన కొన్ని ప్రాంతాలు ఇరుకుగానే ఉంటాయి. అలాంటి రోడ్డు ప్రాంతాల్లో కూడా తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారం చేయడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడం ప్రధానం దాంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం గమనార్హం అంతే కాకుండా ప్రధాన రోడ్ల వెంట రోడ్ల కిరువైపులా భవనాలలో లక్షలాది రూపాయాలు అద్దె చెల్లించుకుంటూ పెట్టుకున్న దుకాణ దారుల వద్దకు వినియోగదారులు రాకుండా ఆటంకంగా పరిణమించారని ఆయా షాపుల యజమానులు అంటున్నారు. తమ ముందు నుంచి తొలగించ మని చెప్పినట్లయితే చిన్నపాటి వాక్ వార్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని కిమ్మనకుండా ఉంటున్నారు. దాంతో అటు చిరు వ్యాపారుల వద్దకు వచ్చే కస్టమర్లు రోడ్డు మీదనే కొనుగోలు చేస్తుండడం వల్ల ట్రాఫిక్ సమస్య ప్రధానంగా మారింది. అంతేకాకుండా ప్రమాదాలకు అనువుగా పరిణమించిందని పలువురు చెబుతున్నారు. దాంతో భవనాలల్లోని వ్యాపారులు తమకు నష్టం వాటిల్లితోందని లోన కుమిలిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు రోడ్ల మీదనే నిర్వహిస్తున్న వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించి ప్రమాధరహిత వాతావరణాన్ని కల్పించాలని కోరుతున్నారు.

# టీయుడబ్ల్యుజే మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి

**పాలకుర్తి, జనవరి7 ప్రభాతవార్త :** టీయూడబ్ల్యుజె(హెచ్143) రాష్ట్ర ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని మంత్రి దయాకర్‌రావు ఆకాంక్షించారు. ఈనెల 8వ తేదీన హైదరాబాద్ పఠాన్‌చెరులో జరుగనున్న యూనియన్ రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్లను శనివారం పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, యూనియన్ జిల్లా కార్యదర్శి జాల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.అనిల్‌కుమార్, జనగామ, పాలకుర్తి



జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. అల్లంనారాయణ నేతృత్వంలో పురుడుపోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఇంతింతై వటుడింతై అనేవిధంగా పెరిగి పెద్దగవడం సంతోషదాయకమని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌పేరుతో ట్రేడ్ యూనియన్‌గా మారి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న ఐజేయూతో కలిసి పనిచేయాలనుకోవడం సంతోషమని అన్నారు. కార్యక్రమంలో పాలకుర్తికి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మోటార్ వాహనాల చట్టం 2019లో సవరన పెట్రోల్ డిజీల్ దరలను తగ్గించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణిలు అన్నారు. పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలను తగ్గించాలని రవాణా రంగా కార్మికుల సంఘర్షయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు హన్మ కొండలోని చౌరస్తాలో గల ఆటో అడ్డలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20లక్షల మందికి పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారన్నారు. ప్రధానంగా ఆటో ట్యాక్సీ గూడ్ రవాణా స్కూల్ బస్సుల వంటి వాటిలో పనిచేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఉదోగ్యాలు దొరకని పరిస్థితుల్లో ఈ రంగం స్వయం ఉపాధిని పొందుతూ జీవనం గడుపుతుందన్నారు. ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడం లేదని వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా వివిధ రకాలుగా వేధింపులకు గురి చేస్తూ ఈ రంగంలో బ్రతకం కష్టంగా మారుతుందని రవాణా



కార్మికులు పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెంచిన ఫైన్‌లను తగ్గించాలని అనువైన స్థలాల్లో అడ్డాలని ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్రను ఏర్పాటు చేశామని ఈ సంఘర్షణ యాత్రను మాధ్యాహ్నం 3గంటలకు కాజీపేట రైల్వేస్టేషన్ నందు అదేవిధంగా హన్మకొండ బస్టాండు అడ్డాలో సమావేశం జరుగుతుందని కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అడ్డా అధ్యక్షులు సదానందం, సోమ శేకర్, ఆకుల చక్రపాణి, వేణు, శ్రీనివాస్, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన క్యాంపు కార్యాలయం



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆద్వర్యంలో గురుస్వామి వేద పండితులు రామకృష్ణశర్మ నేతృత్వంలో హరహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహ పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోన్నత పూజా కార్య క్రమాల్లో చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్- రేవతి భాస్కర్‌లు కుటుంబ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామి సేవలో లీనమైపోయారు. అర్చకులు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి గణపతి పూజలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి పంచామృతాలతో మహాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు, కన్నెస్వాములు అయ్యప్ప పాటలు పాడుతూ పారవశ్యంతో తులతూగి పోయారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ శబరిమల కొండపై కొలువు దీరిన హరహర పుత్రుడు అయ్యప్ప స్వామిని హనుమకొండ నగరంలో మా స్వాములు అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారని ఆయన అన్నారు. హనుమకొండ ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామిని పూజించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్రాళి దేవాలయ ప్రధాన అర్చకులు శేషగిరిరావు, గురుస్వాములు నాగేశ్వరరావు, రాచర్ల జగన్, కొన శ్రీకర్, కొండా శ్రీను, పున్నం చందర్, స్వాములు, కన్నెస్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ జనగణను చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ** సకల సామాజిక రంగాల్లో జనాభ దామాషా ప్రకారం వాటా కోసం బీసీల జనగణన చేపట్టాలని బీసీ నాకులు పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రొఫేసర్ జయశంకర్ పార్క్ వద్ద బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవాన్యప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి బీసీ స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ సాయిని నరేందర్, బీసీ జాక్ చైర్మన్ తిరుణహరి శేషు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వడ్లకొండ వేణుగోపాల్, కేయు జాక్ చైర్మన్ తిరుపతియాదవ్, బీఎస్పీ నర్సంపేట ఇంచార్జి డ్యాగల శ్రీనివా స్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కేడెల ప్రసాద్, సోమలక్ష్మి, ధనలక్ష్మి, పాల్గొని మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన బీసీలు నేడు అన్ని రంగాల్లో వెనుకకు నెట్టి వేయబడ్డారని, సమాజ హితం కోసం చమటోడ్చిన బీసీలు, ఈ దేశ ప్రజలను చైతన్యం



చేసి, దేశాన్ని ఏలిన చరిత్ర ఉందని అలాంటి బీసీలు నేడు అన్ని రంగాల్లో అన్యాయానికి గురవుతున్నాం న్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మాదారపు రవి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, జిల్లా ఇంచార్జి బొల్లంపల్లి సారయ్య, నాయకులు అడ్డూరి పద్మ, కన్నం సునీల్, రాజేశ్వరి, పసుల వినయ్, కందుకూరి కిషోర్ ఎల్తూరి శ్రీనివాస్, దరిగి ధన్‌రాజ్,




## తెలంగాణ యూనివర్శిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ర్ట్రాష అధ్యక్షుడిగా రవి



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :** తెలంగాణ యూనివర్శిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా మెట్టురవి ఎన్నుకోబడ్డారు. కాకతీయ యూనివర్శిటీకి చెందిన మెట్టురవి సీఐటీయు నాయకులుగా పనిచేస్తున్నారు. రెండవ సీఐటీయు మహాసభలకు వచ్చిన ప్రముఖులు, కేయూ సీఐటీయు నాయకులు మెట్టురవికి అభినందనలు తెలిపారు.

## కేయూ డిగ్రీ పరీక్షలలో 17మంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలలో 17మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఖమ్మం జిల్లాలో ఇద్దరు, బైంసాలో ఇద్దరు, బెల్లంపల్లిలో ఒకరు, ఉట్నూరు డిగ్రీ కళాశాలలో 12మంది డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్ డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్తంగా తెలిపారు.

## స్వేరోస్ ఆధ్వర్యంలో కుటుంబానికి ఆసరాగా బియ్యం అందచేత



**శాయంపేట, జనవరి 7 ప్రభాతవార్త :** మండలంలోని కాట్రపల్లి గ్రామానికిచెందిన స్వేరోస్ జిల్లా నాయకుడు మాదారపు నవీన్ స్వేరో కుటుంబానికి అండగా నిలబడడం కోసం స్వేరో సంస్కృతిలో భాగంగా స్వేరోస్ ఇంటర్నేషనల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్వేరో పలకరింపు కార్యక్రమంతోపాటు క్వింటాల్ బియ్యం కొంతమంది స్వేరోల సహకారంతో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరోస్ భద్రాద్రి జోనల్ అధ్యక్షులు పసుల శివ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ దొగ్గెల వినయ్, వరంగల్ ఫిట్ ఇండియా జిల్లా అధ్యక్షులు మంద వినోద్, బహుజన సమాజ్‌పార్టీ పరకాల అసెంబ్లీ అధ్యక్షుడు అమ్మఒడి శ్రీనివాస్, నడికూడా మండల అధ్యక్షుడు శనిగరపు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరమైన సమస్యలపై సమావేశం

**సిరిసిల్ల క్రైమ్‌న్యూస్, ప్రభాతవార్త :** డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ తెలంగాణ ఆదేశాల మేరకు శనివారం నాడు సిరిసిల్ల కోర్టు ప్రాంగణంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, అడిషనల్ పిపిలు లక్ష్మీ ప్రసాద్, నర్సింగరావు, ఏపీపీలు సందీప్, సతీష్, సీఐలు, ఎస్ఐలు, స్టేషన్ రైటర్స్, కోర్టు డ్యూటీ అధికారులతో చట్టపరమైన సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో నమోదైన కేసులకు సంబంధించి కోర్టు విధి విధానాల గురించి జిల్లాలోని పోలీసు అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో డిసిఆర్బి డిఎస్పి బాలకిషన్, సీఐ అనిల్ కుమార్, మొగిలి, ఉపేందర్, నవీన్ కుమార్, ఎస్ఐలు, కోర్టు డ్యూటీ అధికారులు, స్టేషన్ రైటర్స్ పాల్గొన్నారు.

# కార్మికుల వేతనాలను పెంచాలి



నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త

రైస్‌మిల్ డ్రైవర్స్ మరియు వర్కర్ల తదితర కార్మికుల వేతనాలను పెంచాలని ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోదెం మల్లేశం అన్నారు. నర్సంపేట డివిజన్లోని రైస్‌మిల్‌లో పని చేయుచున్న మిల్ డ్రైవర్లు మరియు వర్కర్స్ కార్మికులు ఏఐఎఫ్‌టియు న్యూ కార్మిక సంఘంలో చేరిన సందర్భంగా నర్సంపేటలో శనివారం జరిగిన సమావేశానికి రైస్‌మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు తాళ్ల చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోదెం మల్లేశం హాజరై మాట్లాడుతూ వివిధ రంగాలలో పనిచేయుచున్న రైస్‌మిల్ డ్రైవర్స్ వర్కర్స్ మరియు తదితర కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 21వ తేదీ 2022 తో ముగిసినందున పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా మిల్ డ్రైవర్స్ మరియు వర్కర్స్ మరియు తదితర కార్మికుల వేతనాలను ప్రస్తుతం ఇస్తున్న రేట్లపైన మిల్ డ్రైవర్స్‌కు5000 రూపాయలు మరియు వర్కర్స్కు 3500 పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో యాజమాన్యాలకు డిమాండ్ చేయడం జరుగుతుంది.అనంతరం కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోదం మల్లేశం మాట్లాడుతూ వివిధ రంగాలైన రైస్‌మిల్ ,కాటన్ జిన్నింగ్ మిల్స్, వ్యవసాయ మార్కెట్, కూరగాయల మార్కెట్, కోల్డ్ స్టోరేజిలు, గోదాములు, ఐరాన్ షాప్స్, కిరాణా షాప్స్, పెట్రోల్ బంకులు, భవన నిర్మాణ కార్మికులు, టెక్స్టైల్స్ ఫ్లై యాష్ బ్రిక్స్ కార్మికులు, ఇటుక బట్టి కార్మికులు, మున్సిపల్ కార్మికులు, తదితర రంగాలలో ఇండస్ట్రీలలో పనిచేయుచున్న రైస్‌మిల్ డ్రైవర్స్ మరియు వర్కర్లు హమాలీ కార్మికులు తదితర కార్మికులు తమ కూలీ రేట్లు మరియు వేతనాల పెంపు విషయంలో గత రెండు సంవత్సరముల క్రితం చేసుకున్న ఒప్పందం ముగిసినందున పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం మరియు అధికార యాంత్రాంగం యాజమాన్యాలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని , ప్రస్తుతం ఇస్తున్న వేతనాల పైన రైస్ మిల్ డ్రైవర్స్‌కు 5000 రూపాయలు,వర్కర్‌కు 3500 పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ ఉపాధ్యక్షులు మడిపల్లి కిరణ్, డివిజన్ కార్యదర్శి గిన్నారపు కుమారస్వామి, సహాయ కార్యదర్శి విలసాల రవి, కోశాధికారి దిడ్డి బుచ్చి రాములు, పెరుమాండ్ల భాస్కర్, డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి లడక యాకయ్య, మొంతుల భిక్షపతి, నల్ల శ్రీను, దూలం సాంబయ్య, చిన్నాల దూడయ్య, కాటిపాకల యాకయ్య, ఇనుముల సురేందర్, కృష్ణ, మునుకు మల్లయ్య, సముద్రాల స్వామి, కోశాల కోటి పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో మిర్చి కొనుగోలు కేంద్రాలు

**- ఏపిడి గొట్టె శ్రీనివాస్**



చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో త్వరలోనే రైతులకు మిర్చి కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని జిల్లా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ గొట్టె శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆశా జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో వివిధ గ్రామ సంఘాల ప్రతినిధులు, వీవోఏల సమావేశం అధ్యక్షురాలు కద్దూరి హైమ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఏపిడి మాట్లాడుతూ ఇప్పటికే మండల సమాఖ్య ద్వారా రైతు ఉత్పత్తి కేంద్రాలు అందుబాటులోకి తెచ్చి తక్కువ ధరలకే పనిముట్లు అందించారన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఏర్పాటు అయ్యాయన్నారు. వీరిమాదిరిగానే మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లక్ష్యమన్నారు. గ్రేన్ మార్కెట్‌లో ఉన్న ఐదు రోజుల ధరను పరిగణలోకి తీసుకుంటామన్నారు. తేజా రకంకు సంబంధించిన మిర్చి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తారని వారం రోజుల్లో రైతులకు డబ్బులు అందుతాయన్నారు. ఇందులో మహిళలంతా భాగస్వాములై కొనుగోలు కేంద్రాలను విజయంతంగా నడుపాలన్నారు. అలాగే మహిళా సంఘాలు పెద్ద మొత్తంలో బ్యాంకుల నుండి లింకేజీ రుణాలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఇట్టి సంఘాలు పోటీ పడుతూ జిల్లాలో ఆదర్శంగా నిలువాలన్నారు. వీటితో పాటే ఇతర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు ప్రభుత్వం బ్యాంకులు తగిన సహకారాన్ని అందిస్తున్నందున మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్, బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిత, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఏపీవో పరమాత్మ, ఏవో అనిల్‌కుమార్, ఏపిఎం ఈశ్వర్, సీసీలు కట్టయ్య, వెంకటేశ్వర్లు, మంజుల, సుజాత, రజిత, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆంగ్లంపై పట్టుసాధించాలి




చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలని చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రజిని అన్నారు. చెన్నారావుపేట స్థానిక ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, ఎస్‌పిఆర్‌టి ఆధ్వర్యంలో విద్యార్థులకు సెల్ విజార్డ్ కాంపిటేషన్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ హెచ్‌ఎం మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు ఇంగ్లీషు సబ్జెక్టు అంటేనే ఆందోళన చెందుతున్నారన్నారు. భయాన్ని వీడి ఇంగ్లీషుపై పట్టుసాధిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఆంగ్లంలో చదవడం రాయడం ఎంతో సులభమన్నారు. కాగా ఈ కాంపిటేషన్ ఎగ్జామ్‌లో 25మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. వీరంతా ఈ నెల 22న జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి మాడాడి అనుపమ, సంతోష్‌కుమార్, వెంకటరామారావు, సరిత, అమీనా, భిక్షపతి, మంజుల, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వార్డు సభ్యురాలు మృతి

## రూపాయలు 10వేలు అందించిన లింగంనాయక్



చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

గుండెపోటుతో వార్డు సభ్యురాలు మృతిచెందిన సంఘటన మండలంలోని శంకరంతండా గ్రామశివారు వాయిల్‌తండాలో నెలకొంది. స్థానిక గ్రామ పంచాయతీలో 7వ వార్డు సభ్యురాలైన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన బానోతు వీరమ్మ శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రాగా చికిత్సకు తరలించే లోపు మృతిచెందిందన్నారు. మృతురాలికి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు భూక్య లింగం నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తనవంతు సహాయంగా రూపాయలు పదివేల ఆర్థిక సహాయాన్ని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, ఎంపిపి బాదావత్ విజేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫిల చేతుల మీదుగా కుటుంబానికి అందించి వారికి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో మేగ్యానాయక్, కిషన్, బాలు, రవి తదితరులు ఉన్నారు.




## కాల్వ పూడిక పనులు చేపట్టిన రైతులు



చెన్నారావుపేట, జనవరి 7, ప్రభాతవార్త

పేరుకుపోయిన వరద కాల్వతో ఇబ్బందులు పడుతున్నందున ఇందుకు ప్రభుత్వం నిధులు మంజూరి చేయకపోవడంతే రైతులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాల్వ పూడిక పనులు చేయిస్తున్న సంఘటన చెన్నారావుపేట గ్రామంలో శనివారం నెలకొంది. స్థానిక కోపాకుల చెరువు ఆయకట్టు క్రింద రబి పనులు మొదలు కానున్నాయి. ఇందుకోసం వరద కాల్వ ద్వారా నీటిని మళ్లించాల్సి ఉంటుంది. అట్టి కాల్వలన్నీ ఎలాంటి మరమ్మత్తులు లేక అభివృద్ధికి నోచుకోకుండా పోయాయి. చెత్తాచెదారం మట్టితో అస్తవ్యస్తంగా పాడయ్యాయి. చివరి ఆయకట్టుకు సాగునీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో స్థానిక ఆయకట్టు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.అలాగే వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, గ్రామసర్పంచ్ కుండె మల్లయ్యల ఆర్థిక సహాయంతో రైతులంతా తలా కొంత డబ్బులు వేసుకొని కాల్వల్లో మట్టి తీయించే పనులు చేపట్టారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూస్తున్నామని వారు పేర్కొన్నారు. వరద కాల్వలు అధ్వాన్నంగా మారిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని శాశ్వత మరమ్మత్తు పనులు చేసేలా రైతులు బొంత సారయ్య, వీరమల్ల సుదర్శన్‌రెడ్డి, దాసరి వెంకటనర్సయ్య తదితరులు కోరుతున్నారు.

## మన ఊరు మనబడి పనులను పరిశీలించిన ఎంపిపి

ఖానాపురం, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని కొత్తూరు గ్రామంలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను శనివారం ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మన ఊరు మనబడి ప్రణాళికలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని అన్నారు. పనుల్లో వేగం పెంచాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం కూడా పెంచాలని అన్నారు. పరిసరాలు సరిగ్గా లేకపోవడంతో ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## ఫర్టిలైజర్ గోదామును పరిశీలించిన జిల్లా అధికారి

ఖానాపురం, జనవరి 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సహకార సంఘం వారి ఫర్టిలైజర్ గోదామును శనివారం జిల్లా సహకార సంఘ అధికారి సంజీవరెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించి వంద శాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి చేసినందుకు సొసైటి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో అంజనేయులు, సిబ్బంది రాజు, వినయ్, అశోక్, కొమురయ్య, భీమయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై యాసిడ్ దాడులు కౄరమైన చర్యలు

**సీనియర్ సివిల్ జడ్జి టి.మాధవి**

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త :** మహిళలపై ఆసిడ్ దాడులు అత్యంత కౄరమైన నేరమని ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి.మాధవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యచరణ లో భాగంగా ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి జవహర్ నగర్ లోని కస్తూర్బా బాలికా విద్యాలయం, మాడల్ స్కూల్ కాలేజిలో వేర్వేరుగా నిర్వహించిన అవగాహన సదస్సులలో ఆమె మాట్లాడారు. పాఠశాలల్లో, కళాశాలల్లో యువత క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్య పరుస్తున్నామని ఆమె తెలిపారు. యాసిడ్ దాడి ప్రభావం మరియు బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల రీత్యా న్యాయ సేవాధికార సంస్థలు వైద్య సేవల కోసం రూ. 3 లక్షల నుండి రూ. 8 లక్షలు వరకు బాధితులకు సహాయం అందిస్తామని తెలిపారు. 2006 వ సంవత్సరంలో మొదలైన చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల సమయమైనందున ఒక లక్ష్యంతో ఉత్తమ జీవితాన్ని ఆస్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వి.వసుధ మాట్లాడుతూ బాలలు యుక్త వయస్సులో చేసే తప్పుల వల్ల జీవిత



కాలంలో పెద్ద ప్రమాదాలకు, శిక్షలకు గురవుతున్నారని ఆమె పేరొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షుడు బి. చంద్రయ్య, న్యాయవాది రాజేందర్, సిడబ్ల్యుసి సభ్యులు డా. ఏ. మధు, డిసిపిఓ జె. ఓంకార్, కెజిబివి మరియు మాడల్ స్కూల్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సుమారు 300 విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషులో స్కిల్స్ పెంపొందించడమే ఎల్టా లక్ష్యం

**ఎల్టా జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని అనిత**

**వెంకటాపూర్, జనవరి 7, ప్రభాతవార్త :** ఇంగ్లీషు ల్యాంగేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్పెల్ విజార్డ్ అండ్ స్టోరీ టెల్లింగ్ లో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ఎల్టా ఎస్ఈఆర్టీ భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో ఇంగ్లీషు లో ప్రావీణ్య పెంపొందించేందుకు పోటీలు నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల క్రితం పాఠశాలల స్థాయిలో విద్యార్థులకు స్పెల్ విజార్డ్ అండ్ స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించగా అందులో విజేతలైన ప్రథమ, ద్వితీయ విద్యార్థులు శనివారం నిర్వహించిన పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్టా జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని అనిత మాట్లాడుతూ విద్యార్థులలో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో ఇంగ్లీషు లో స్కిల్స్ పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ములుగు జిల్లా లో అందరి సహకారంతో పకడ్డందీగా నిర్వహిస్తామని ఆమె అన్నారు. స్పెల్ విజార్డ్‌లో టిఎస్ఎంఎస్ జవహర్ నగర్ పాఠశాలకు చెందిన ఎల్. చందు, జడ్పీహెచ్ఎస్ పాలంపేటకు చెందిన సిహెచ్. అంజలిలకు ప్రథమ ద్వితీయ బహుమతి రాగా స్టోరి టెల్లింగ్‌లో టిఎస్ఎంఎస్ జవహర్‌నగర్ కు చెందిన వి. ప్రవళిక, సిహెచ్. అంజలి లు ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుపొందగా వారిక సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు ల్యాంగేజ్ టీచర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని అనిత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు డి. వాణి, వెంకటాపూర్ మండల కన్వీనర్ ఎమ్డీ. ఫిరోజ్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ చీకుర్తి రమేష్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సతేంద్రం, ఉపాధ్యాయులు అంబేద్కర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పోటీ పరీక్షలు అవసరం

**●జడ్పీ సీఈఓ ప్రసూన రాణి ●సోషల్ స్టడీస్ ఫోరం అధ్యక్షులు యాకుబ్ రెడ్డి ●ప్రశ్న పత్రం విడుదల చేసిన డీఈఓ జి.పాణిని**

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో విద్యార్థులు రాణించాలంటే ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు పోటీ పరీక్షలలో తర్ఫీదు పొందాలని, అందుకు సబ్జెక్టుల వారీగా పోటీల నిర్వహణ ఉపయోగపడతాయని జడ్పీ సీఈఓ ప్రసూన రాణి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో 147 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో తెలుగు మీడియంలో ప.నిఖిత ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో వి. భావన, తృతీయ స్థానంలో డి. జ్యోత్స్నలు గెలుపొందారు. అలాగే ఇంగ్లీషు మీడియంలో ప్రథమ స్థానంలో జి. సుష్మిత, ద్వితీయ స్థానంలో వి. హరీష్, తృతీయ స్థానంలో ఏ. హరిణి విజేతలుగా నిలిచారు. విజేతలకు ప్రసూన రాణి తో పాటు క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఈబి కార్యదర్శి విజయమ్మ, పలువురు సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కాగా శనివారం ఉదయం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ప్రశ్న పత్రాల విడుదల కార్యక్రమంలో పాల్గొని సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషమని తెలిపారు.



పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ములుగు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోషల్ స్టడీస్ ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి, అధ్యక్షులుగా బానోతు దేవ్ సింగ్, ప్రధానకార్యదర్శిగా మద్దెల నాగేశ్వర్ రావు, గౌరవ సలహాదారులుగా గడల నాగేశ్వర్ రావు, గుండు రవి ప్రసాద్, అట్కరి ప్రమీల మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ములుగు వార్త

# కాంగ్రేస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి



**వెంకటాపూర్, జనవరి 7, ప్రభాతవార్త :** కాంగ్రేస్ పార్టీ వెంకటాపూర్ మండల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 10 న కాంగ్రేస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలోని ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మహిళా నాయకులు, సీతక్క అభిమానులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామకమిటీలు, యువజన నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మాల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వర్కిం గ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, సర్పంచులు మాడ ప్రకాశ్, పాముకుంట్ల భద్రయ్య, యూత్ మండల అధ్యక్షులు జాటోత్ గణేశ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి జంగిలి రవి, యూత్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, బానోతు భద్రయ్య, ఎండీ. రహీమొద్దీన్, కొంపెల్లి రాజిరెడ్డి, గంద్ర బాబురావు, పచ్చిమట్ల రాంబాబు, భద్రయ్య, కోడూరి రమేశ్, మాట్ల ప్రతాప్ రెడ్డి, కారం సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు, కొండ తిరుపతి, సుధాకర్, రవీందర్ రెడ్డి, ఖాజా, రాజు, పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓస్ మహిళా విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ

**ములుగు, జనవరి 7, ప్రభాతవార్త :** టిఎన్‌జిఓస్ మహిళా విభాగం క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు ఠాకుర్ జ్ఞానేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు, ఉద్యోగులక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, కార్య దర్శి మేఘన, అసోసియేటెడ్ ప్రసిడెంట్ సరిత, ట్రెజరర్ కవిత, వైస్ ప్రసిడెంట్ వర్ష, జసింత, భార్గవి దేవి, ప్రసూన, శ్రీవాణి, సహకార్యద ర్శులు సౌమ్యరెడ్డి, స్రవంతి, శ్రావ్య, ఆర్మీ సెక్రటరీ భవిత, కల్చరల్ సెక్రటరీ లక్ష్మీ, అనూష, శ్రీలత, తేజస్విని, జయ, జ్యోతి, సింధు, కిరిణ్ కుమారి, రేణుక, ఇందిర, మానస, భవిత, శ్వేత రమాదేవి, పాల్గొన్నారు.

# ఈ త్రిశిత బడి.. ఆటల్లో అలజడి!!

**-అంతర్జాతీయ కబడ్డీ కెప్టెన్ త్రిశితకు పథకాలు -నేపాల్‌లోని ఖాట్మండ్‌లో ప్రపంచ పోటీల్లో పథకం కైవసం -స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆల్ ఇండియా కబడ్డీ పోటీల్లో 9 దేశాల టీములు -నేలతల్లి అండగా నిలవగా కబడ్డీ టీమ్‌ను మెరుపులు మెరిపించే -దేశ ప్రధాని, రాష్ట్రపతి సైతం క్రీడాకారులను అభినందనలు**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** కబడ్డీ క్రీడల్లో ఆరి తేరి ఆడుతూ ఆటల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాటి నేపాల్ దేశంలో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో పథకాలు పంట సాధించేను. పాలకూర్తి త్రిశిత కబడ్డీ కెప్టెన్ ఎంపిక అయ్యి ఆ టీమ్‌కు సారధ్యం వహించెను. రాష్ట్ర కబడ్డీ క్రీడాల్లో నిజమాబాద్‌లో జరిగిన పోటీల్లో కప్ సాంధించెను. డిసెంబర్‌లో జరిగిన అంతర్జాతీయ కబడ్డీ పోటీలకు నేపాల్‌లోని ఖట్మండ్‌లో నిర్వహించిన పోటీలకు హాజరయ్యేను. నేల తల్లి అండగా నిలవగా కబడ్డీ టిమ్‌ను మెరుపులు మెరిపించెను. 9దేశలకు చెందిన కబ్బాడీ టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో త్రిశిత టీమ్ బంగారు పథకం సాధించింది. ఈ క్రమంలో ప్రపంచ కోచులు ఆ టీమ్‌ను అభినందించారు.



అంతేకాకుండా దేశ ప్రధాని, రాష్ట్రపతి సైతం ప్రపంచ కబ్బాడీ పోటీల్లో బంగారు పథకం సాధించిన టీమ్‌లను అభినందించారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురం గ్రామానికి చెందిన పాలకూర్తి శైలజ, సాయిబాబు దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఇంటికి పెద్దదైన త్రిశిత ప్రతిభను చాటుతూ కబ్బాడీ పోటీల్లో తనదైన శైలీలో ప్రపంచ స్థాయికి ఎదిగింది. అంతేకాకుండా చిన్న కూతురు కూడా విద్యా ప్రగతిలో ప్రతిభ చాటుతుంది. ఈ గ్రామానికి చెందిన పాలకూర్తి వంశంలోని మరో ఇద్దరు విద్యార్థులు సైతం ప్రతిభ పోటీల్లో విజేతలుగా నిలిచారు. రన్నింగ్ పోటీల్లో ఒక అమ్మాయి, త్రోబాల్‌లో మరో విద్యార్థి రానిస్తున్నారు. గ్రామానికి, మండలానికి కీర్తి ప్రతిష్టలు తేస్తున్నారు. ప్రపంచ ఛాంపియన్ కావాలని తల్లిదండ్రులు ఆశీస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘులు, గ్రామస్తులు పాలకూర్తి త్రిశిత ప్రతిభను మెచ్చుకొని హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్‌లోని ఇండియాన్ పబ్లిక్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నది. ఆ బడిలోని విద్యార్థులు క్రీడాల్లో ప్రతిభ వంతులు.

## బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన మంత్రి

**కొడకండ్ల, జనవరి7 ప్రభాతవార్త :**
మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో మెయిన్‌రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కొరకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమంకొరకు కృషిచేస్తున్నారని తెలిపారు. చెన్నూరు రిజర్వాయర్ ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందుతాయని అన్నారు. నష్టం కలిగిన రైతుల కొరకు త్వరితగతిన పనులు పూర్తిచేసే కాంట్రాక్టర్ వచ్చారని, త్వరలో రైతులకు అందుబాటులో చెన్నూరు రిజర్వాయర్ నీరు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీసీబీ వైస్ చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికారులు,



స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలి



**భూపాలపల్లి, ప్రభాతవార్త:**
బీజేపి అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని ఏఎస్ఆర్ గార్డెన్స్ లో శనివారం నియోజక వర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సతీష్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతమ్‌రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం విష ప్రచారాలు చేస్తుందని, రాష్ట్రానికి రావల్సిన నిధులను కేటాయించకుండా చేస్తున్న ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. అదే విధంగా రాష్ట్రంలో వాస్తవాలను వక్రీకరిస్తున్న ప్రతిపక్ష పార్టీల వాఖ్యాలను ఎకరువు పెట్టాలని అన్నారు. సోషల్ మీడియా వేదికగా పనిచేసే ఉత్సాహవంతులకు అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజక వర్గ సోషల్ మీడియా అద్యక్షులుగా వీసం భరత్‌రెడ్డిని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జడ్పీటీసీలు జోరుక సదయ్య, గొర్రె సాగర్, ఎంపిపి తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, సుజాత సంజీవరెడ్డి, మాజీ ఎంపిపి రఘుపతిరావు, పూర్ణచందర్‌రెడ్డి, క్రాంతికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో సర్పంచ్‌లు

**(మొదటి పేజీ తరువాయి..)**

రకాలైన ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సక్రమంగా అందించకపోవడం వలన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారని చర్చించుకుంటున్నారు. నిధులు కరెంట్ బిల్లులు చెల్లించడానికి నెలసరి వాయిదా చెల్లింపులకు మాత్రమే సరిపోతున్నాయని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదని గ్రామపంచాయతీల్లో చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఖాతాలలో నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్ట లేని పరిస్థితుల్లో పంచాయతీలు కొనసాగుతున్నాయి. చేపట్టిన పనులకు నిధులు లేక నాలుగు నెలలుగా సర్పంచ్‌లు ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏ పనిచేయాలన్నా నిధులు లేకపోవడంతో ముందడుగు వేయలేకపోతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి. 15వ ఫైనాన్స్ నిధులు ఏ పంచాయతీలో చూసినా లేవు.

కనీసం పారిశుధ్య పనులు చేపట్టేందుకు కూడా నిధులు లేవు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, చిన్న మొత్తాలలో చేపట్టే పనులకు కూడా సర్పంచ్‌లు ఆలోచన చేస్తున్నారు. సొంత నిధులతో పనులు చేయలేక, పనులు చేస్తే బిల్లులు ఎప్పుడు వస్తాయోననే ఆలోచనతో వెనకడుగు వేస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన తరువాత ఎంతో కొంత నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టారు. ఏ మాత్రం అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులకు వెనుకడుగు వేస్తున్నారు. పంచాయతీ ఖాతాలలో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులు చెల్లించేందుకు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. పంచాయతీల్లో ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. కేంద్రం నిధులు ఇస్తే తప్ప చేసిన పనులకు బిల్లులు చెల్లించే పరిస్థితి కనిపించడం లేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించి అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఎదురుదెబ్బే తగిలింది. కేంద్రం నుండి వచ్చిన నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సర్పంచ్‌లు భావించారు. మండలంలో 90 శాతానికి పైగా సర్పంచ్‌లు అధికారపక్షం నుండి గెలిచిన వారే కావడంతో ఎవరూ మాట్లాడడం లేదు. నిధులపై మాట్లాడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లు భావిస్తారని సర్పంచ్‌లు అందరూ మౌనంగా ఉంటున్నారు. గ్రామాల్లో కరోనా వ్యాధి వృద్ధి చెందాక పారిశుధ్య పనులు చేపట్టారు. కాలువల్లో పూడికలు తీయడం వంటి పనులు చేపట్టారు. మంచి నీటి పథకాలకు సంబంధించి మోటార్ల రిపేరు వంటి పనులు చేపట్టి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. సర్పంచ్‌లు అందరూ నిధులు లేక ఖాళీగా ఉన్నారు. గ్రామాల మధ్య రున్న చిన్నపాటి రోడ్లకు గ్రావెల్ వేయని పరిస్థితుల్లో పంచాయతీలు ఉన్నాయి. కేంద్రం నుండి వచ్చే నిధులు పోతాయని ఉద్దేశ్యంతో హడావిడిగా ఎన్నికలు పెట్టారు. అయితే ఎన్నికలు జరిగాక వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుందని సర్పంచ్‌లు వాపోతున్నారు.

రాష్ట్ర స్థాయిలో సర్పంచ్‌ల ప్రతినిధులు మంత్రులను కలిసినా ఫలితం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. చేసిన పనులకు చెల్లింపులు కూడా ప్రశ్నార్థకమవడంతో సర్పంచ్‌లు అయోమయంలో పడ్డారు. నిధులు రాకపోవడంతో సతమతమవుతున్నారు. ఈ నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు పిఎఫ్ఎంఎస్ విడుదల అయినప్పటికీ అధికారులు వాటిని గ్రామపంచాయతీ ప్రతి నెల తప్పనిసరిగా చెల్లించాల్సిన సీసీ చార్జీలు, ట్రాక్టర్ ఈఎంఐ వంటి ఖర్చులకు నిల్వ చేసి ఉంచారు. ఖాతాలో ఉన్న డబ్బులు రాకపోవడంతో పారిశుధ్య పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని, ఏ పని చేద్దామన్నా నిధుల కొరతతో సతమతమవుతున్నామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

ఉన్నతులుగా తీర్చిదిద్దిన గురుకుల పాఠశాల కరస్పాండెంట్ మోతె సమ్మిరెడ్డి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రైవేటు విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ విద్యను కొనసాగించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేజీ టూ పీజీ విద్యావిధానంలో భాగంగా రాష్ట్రంలో శ్రీ గురుకుల పాఠశాలలు 1150 జూనియర్ గురుకుల పాఠశాలలు, 85 డిగ్రీ గురుకులాలు అదేవిధంగా పీజీ, సహాయ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు సైతం మెడిసిన్ ఇంజనీరింగ్‌లు చదివి ఎంతో ప్రావిణ్యత పొందుతున్నారన్నారు. ప్రపంచ దేశాలలో తెలంగాణ విద్యార్థులు తమ ప్రాముఖ్యతను సంతరించుకోవాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. శ్రీగురుకులంలో చదివి సుమారు 33 దేశాల్లో ఆయా రంగాల్లో జీవనం కొనసాగిస్తూ ఆర్థికంగా ఎదిగిన విద్యార్థులు గ్రామీణ ప్రాంత విద్యకు సహకరిస్తునే శ్రీగురుకులంలో చదివి నిరుపేదలుగా ఉన్న వారిని కూడా ఆదుకోవాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో గట్టి సంకల్పంతో ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. విద్య నేర్పిన గురువులను కన్న తల్లిదండ్రులను పుట్టిన ఊరును మరువకూడదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్లుగా విద్యను భోదిస్తూ ఎంతో మందిని మేదావులుగా తీర్చిద్దిన శ్రీగురుకులంలో ఆపూర్వ గట్టాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. ఆర్థిక లాభాపేక్షే ధ్యేయంగా కొనసాగుతున్న విద్య బోధనకు విరుద్ధంగా సమ్మిరెడ్డి విద్యార్థులకు నాణ్యమైన ధ్యేయంగా లాభాపేక్షకు పోకుండా ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిద్ది తన విద్య దానాన్ని దాతృత్వంగా నిలపడం గొప్పతనమన్నారు. నర్సంపేట డివిజన్‌లో 56 విద్యాసంస్థలు వెలిసాయని నాలుగేళ్లలో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉంచామని ముఖ్యంగా గోదావరి తల్లి నీళ్లను నర్సంపేట ప్రాంతానికి తరళించామని ఇది తాను చేసుకున్న గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతె సమ్మిరెడ్డితో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఆవరణలో శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సౌజన్యంతో సోషల్ స్టడీస్ ఫోరం అద్యక్షులు సతీష్ అద్యక్షతన పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న బాలబాలికలకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి తెలుగు, ఇంగ్లీస్ మీడియంలో విద్యార్థులను ఎంపిక చేయగా ఈనెల 19న నిర్వహించే రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు పంపటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఏవో లక్ష్మన్ హాజరై, ఉమ్మడి పరీక్షల విభాగం సెక్రటరీ చంద్రశేఖర్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. తెలుగు మీడియంలో బి షర్మీల, శివమణికంఠ, ఆర్ చందిని, ఇంగ్లీష్ మీడియంలో సాయిచరణ్య, రుత్విక్‌రెడ్డి, సాయిశ్రీజ, ప్రవేట్ విభాగంలో నాగరాజు, పల్లవి బహుమతులను దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో ఫోరం కార్యదర్శి గుగులోత్ రాందన్, రజిత, కుసుమ క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరిక



**జఫర్‌గడ్, జనవరి7 ప్రభాతవార్త :**
మండలంలోని కూనూరు గ్రామానికిచెందిన వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి కంటికిరెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. కూనూరు గ్రామనాఇకి చెందిన 25మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సుతారి అశోక్ ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలను సర్వతోముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా పార్టీలో జాయిన్ అయిన వారిని వారిస్థాయికి తగ్గకుండా పార్టీలో సముచితస్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారిలో కోటసతీష్, ఎండి.అసదుద్దీన్, సిహెచ్.రాజేష్, రాజు, రాజేందర్, సాంబరాజు, రాజు, లక్ష్మణ్, ప్రశాంత్, రజిత, అనిత, గణేష్, దస్తగిరి, ఎండి.నాజీమా, కోటలక్ష్మి, శోభ, మంజుల చేరగా, కార్యక్రమంలో నెల్లుట్ల అజయ్, చాగంటిరాజు, ఇల్లందుల కుమార్, సురేష్, భాగ్యలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

**మొగుళ్లపల్లి, జనవరి 7, ప్రభాతవార్త**
మండలంలోని మోడల్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ పాఠశాల వైస్ ప్రిన్సిపాలన సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం ఆంగ్ల భాష టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెల్ఫ్ విజార్డ్ స్టోరీ పోటీలలో పాఠశాల విద్యార్థులు నిత్య, సాత్విక్, హర్షవర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.



# అన్యాన్ని ప్రశ్నిస్తే అర్ధరాత్రి అరెస్టులా..

- మైనర్ బాలిక లైంగిక దాడిని తప్పుదారి పట్టిస్తున్న పోలీసులు
- బిజెపి శ్రేణులు ఆందోళన చేసేవరకు నిందుతులను అరెస్ట్ చేయలేదు
- భాదిత కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడిని దుండగులెక్కడ : సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త జనవరి 07:**
నగరంలోని దయానంద్ కాలనీలో ఓ మైనర్ బాలికపై లైంగక దాడికి పాల్పడిన మైనరాటి యువకులను తప్పించే ప్రయత్నంలో వరంగల్ బిజెపి శ్రేణులు ఆంధోళన చేసి నిందుతులను అరెస్ట్ చేయాలని బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రశ్నిస్తే అర్ధరాత్రి అరెస్టులు చేయడం అప్రజాస్వామకం అని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంధర్భగా బిజెపి కార్యాలయంలనుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ బిజెపి నాయకులను బంది పోటు దొంగల్లా అర్ధరాత్రులు అరెస్ట్ చేసి జైలుకు పంపడం అదికార పార్టీకి తోత్తులుగా మారిన వరంగల్ ఎసిపికే సాధ్యం అయ్యిందన్నారు. పోలీసులు పామాన్య ప్రజానీకానికి న్యాయం చేయకుండా అధికార ఎమ్మెల్యే కు వత్తాసు పలకడం నీతామాలిన చర్య అన్నారు. అనాంటప్పుడు ఎమ్యేల్యేల ఇండ్లముందే డ్యూటీలు చేయాలని, ప్రజల సోమ్ముతో జీతాలు తీసుకుని ప్రజలకు అన్యాయం చేయడం సిగ్గు చేటన్నారు.

**పోలీసులు సమాదానం చెప్పాలి:**
మైనర్ బాలిక లైంగిక దాడిలో వారి కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడిన వారు ఎక్కడ ఉన్నారు. ధ్వంసం చేయడానికి వచ్చిన ద్విచక్ర వాహనాలు ఎవరివో ప్రజలకు చెప్పాలి. బిజెపి శ్రేణులు ఆందోళన చేసేవరకు నిందుతులను ఎందుకు అరెస్ట్ చేయలేదో వివరణ ఇవ్వాలి. నిందుతలను సపోర్ట్ చేయడానిక వచ్చిన వారిలో ఎమ్మెల్యే అనుచరులు ఎక్కడున్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని ఇప్పటికీ అదుపలోకి తీసుకోక పోవడంలో ఆంతర్యం ఎమిటి. ఇన్ని విషయాలు గోప్యంగా ఉంచిన వరంగల్ ఎసిపి ఎవరుకు న్యాయం చేసినట్టు సమాదానాలు చెప్పాల్సిన అవసరం ఉంది.

**ప్రజలారా ఆలోచించాలి:**
దయానంద్ కాలనీలో నాలుగు రోజుల క్రితం ఓ మైనర్ బాలికపై లైంగిక అత్యాచారం చేసిన నిందుతులను అరెస్ట్ చేయాలని నిరసన తెలిపిన బిజెపి నాయకులను అర్ధరాత్రులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బాదిత కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడిన నిందితుల అనుచరులతో పాటు ఎమ్మెల్యే అనుచరులను పోలీసులు దగ్గరుండి సాగనంపారు. అధికార పార్టీకి తప్పా పోలీసులు సామాన్య ప్రజలకు న్యాయం చేయడం లేదని నగర ప్రజలు గమనించాలని అన్నారు. గతంలో పోచమ్మమైదాన్ లోని సాయిబాబా ఆలయ పూజారిని ఉద్దేశ పూర్వకంగా హత్య చేసిన మైనారిటీ వ్యక్తిని తూర్పు ఎమ్మెల్యే పోలీసులతో కలిసి పిచ్చోడిలా చిత్రీకరించారు. పది నెలల క్రితం ఉర్సు గుట్ట సమీపంలో ఓ మైనర్ కుటుంబం అతివేగంతో హిందువు కుటుంబాన్ని ఢీకొట్టడంతో హిందువులను సైతం బెదిరింపులకు పాల్పడి కేసులు కాకుండా వరంగల్ ఎసిపి దగ్గరుండి కాపాడారు. ఇప్పుడు దయానంద్ కాలనీ మైనర్ అమ్మాయి ఘటనలో పాల్గొన్న దుండగులను వరంగల్ ఎసిపి కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు. వరంగల్ తూర్పు ప్రజలారా మన స్వేచ్ఛ మన వ్యక్తిత్వం మనమే కాపాడుకోవాలని వరంగల్ తూర్పు బిజెపి తరుపున కోరుచున్నామని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన బిజెపి నాయకులు కుసుమ సతీష్ బాబు, మండల భూపాల్, మాచర్ల రవిందర్, మాదాసు రాజు, మార్టిన్ లూథర్ లపై సెక్షన్11 బై 23 రిమాండ్‌కు పంపారు. గౌరవ కోర్టు పిడిఎఫ్ వరంగల్ రిజెక్ట్ చేసి అందరినీ వ్యక్తిగత బాండ్ పై విడుదల చేసి న్యాయస్థానం పై సామాన్యులకు న్యాయం జరుగుతుందని నిరూపించారిని ఈ సంధర్భంగా బిజేపి శ్రేణులు అభిమానులు నగర ప్రజటు హర్షం వ్యక్తం చేశారు.




## అయ్యప్ప పడిపూజతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి

**- తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్**



**ఖిల్లా వరంగల్, జనవరి 07, ప్రభాతవార్త:**
అయ్యప్ప పడిపూజతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవిస్తారని తూర్పు ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. శనివారం నగరంలోని శివనగర్ రామకృష్ణ అయ్యగారు స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, వాణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామితో కలిసి ఎమ్మెల్యే దంపతులు గురుస్వాముల ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అండర్ రైల్వే గైట్ జాక్ కన్వీనర్ దిడ్డి నరేందర్, అయ్యప్ప స్వాములు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే వాహనం సీజ్

**వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్**

**వరంగల్ క్రైం జనవరి 07:**
వాహనదారులు లైసెన్సులు లేకుండా నడిపితే వాహనాలను సీజ్ చేయాలని వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ హెచ్చరించారు. కమీషనరేట్ పరిదిలోని రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఈ నెల 17నుండి వాహనాలు నడిపే క్రమంలో ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకు ండా వాహనాలు నడిపి పట్టు బడితే సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని, వాహన దారు డిపై వెహికిల్ చట్టం యాక్ట్ 18 0, 181 సెక్షన్ల కింద కోర్టులో చార్జి షీట్ సమర్పి ంచడం జరుగుతుందని అన్నారు. నూతనంగా రోడ్డు రవాణా శాఖ వారు జారీ చేసిన లర్నింగ్ లైసెన్ పత్రాలను చూపించిన తర్వాత తిరిగి వాహనాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపిపారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే వాహనదా రునికి, తల్లిదండ్రులకు, మైన ర్లకు కేసులు పెడుతామని, మైనర్లకు జ్వు వెనల్ హోంకు పంపిస్తామని అన్నారు. కమీషనరేట్ కార్యా లయంలో ప్రత్యేక కౌన్సి లంగ్ నిర్వహిస్థామని ప్రమాదాల నివారనకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.



## ప్రమాదకరంగా కూడలి

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి ప్రమాదకరంగా ఉన్నది. హుజురాబాద్ - పరకాలకు నాలుగు లైన్ల డబుల్ రోడ్డు పడ్డాక వాహనాల రద్దీ పెరిగి నడికూడ కూడలి వద్ద కూడా వాహనాలు అదే స్పీడుతో వెళ్తున్నాయి. హెచ్చరిక బోర్డు, స్పీడ్ బ్రేకర్లు, డివైడర్ యూ టర్న్ లేకపోయేసరికి ఇక్కడ ప్రమాదాలు జరగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. గ్రామంలో నుండి వచ్చి వెళ్ళే వాహనదారులు కూడలి వద్ద క్రాస్ చేసే క్రమంలో పరకాల నుండి వేగంతో వచ్చే వాహనాలను కనుక గమనించనట్లయితే ప్రమాదం జరిగి వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి ఉంది. గ్రామం నుండి వచ్చే వాహనాలకు డివైడర్ యూ టర్న్ లేకపోవడంతో వాహనదారులు డైరెక్టుగా పరకాల వైపు క్రాస్ చేయడం జరుగుతుంది. దీని వలన ఇక్కడి స్థానికులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కూడలి వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.



## నడికూడలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ హాజరయి మాట్లాడుతూ ఈ నెల 11న బెంగుళూర్‌లో లో జరగబోయే ఎమ్మార్పీఎస్ అనుబందాల సంఘాల జాతీయ మహాసభకు హాజరయి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్‌తో మాదిగలు 28 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని బీజేపి ప్రభుత్వం చెప్పి మాదిగలను మోసం చేసి నయవంచనకు గరి చేసిందని ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే రాబోయే రోజుల్లో బీజేపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిలి, దుప్పటి ప్రవీణ్, సంఘాల సుమన్, కొమ్ము అకిల్, దుప్పటి సుదాకర్, రాజయ్య, రాజు, అన్నయ్య, ప్రణయ్, రాజు, సుమన్, రవి, అఖిల్, అజయ్ మాదిగలు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరకు రావాలని రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

**ఐనవోలు, జనవరి07, ప్రభాతవార్త**
ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో సంక్రాంతి సందర్భంగా జరిగే జాతరకు టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంతిరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ హ్వానించారు. శనివారం మండల కా ంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి స్వామివారి చిత్రపటం, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానించిన వా రిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్ మేటి చిరంజీవి, ఉప సర్పంచ్ బండి మహేందర్, మండల నాయకులు సమ్మెట మహేందర్, కొత్తూరి సునిల్, మొహమ్మద్ రహీమ్ పాషా, బరిగెల భాస్కర్, బరిగెల భరత్, యాకర సాంబయ్య, బొమ్మినేని రాకేష్‌రెడ్డి, గాదెర భాస్కర్, కూస చిరంజీవి, మదూరి మల్లేశం, ఇల్లందుల సారయ్య, ఇల్లందుల ఎలీషా, పైండ్ల సంపత్, రాజు, హరీష్‌రెడ్డి, తమ్మడపల్లి సుమన్, బండి సంపత్, గబ్బెట అశోక్, అనిల్ ఉన్నారు.

## ఐలోని మల్లన్న జాతరకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకి ఆహ్వానం

**ఐనవోలు, జనవరి07, ప్రభాతవార**
ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఈ నెల 13 నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును ఈవోఅద్దంకి నాగేశ్వర్‌రావు ఆహ్వానించారు. శనివారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హను మంతును ఈవో కలిసి స్వామివారి చిత్రపటంతోపాటు ఆహ్వాన పత్రికను అందించారు. ఆలయ ఆవరణంలో కళ్యాణకట్ట, ఒగ్గు బ్రాహ్మణుల విశ్రాంతి భవన నిర్మాణాలకు ప్లాన్స్, ఎస్టిమేట్స్ ప్రతిపాదనలను కలెక్టర్‌కు ఇవ్వగా సానుకూలంగా స్పందించినట్లు ఈవో తెలిపారు. జాతర ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నట్లు

# మోడీ సుపరిపాలన గ్రామస్థాయిలో వివరించాలి

జనగామ టౌన్, జనవరి7 ప్రభాతవార్త : బీజేపీ జనగామ నియోజకవర్గం బూత్ అధ్య క్షులు, సభ్యుల సమ్మేళనం జనగామ పట్టణం లోని జుబ్లీగార్డెన్‌లో నియోజకవర్గం కన్వీనర్ బల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, నియోజక వర్గ పాలక్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి, ప్రబంధక్ హరి శంకర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండ సంజయ్ కుమార్ బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. వారు మాట్లా డుతూ బూత్‌స్థాయిలో కార్యకర్తలు ప్రతిష్టంగా బూత్ కమిటీల నిర్మాణం చేసి భారత ప్రధాని



నరేంద్రమోడీ చేపట్టిన సుపరిపాలన గ్రామస్థాయిలో బూత్‌స్థాయిలో వివరించాలని కోరారు. గ్రామస్థాయిలో పటిష్ట మైన బూత్ కమిటీల నిర్మాణం చేసినట్లయితే రానున్న కాలంలో బీజేపీకి అధికారమని కార్యకర్తలకు ధైర్యం కల్పించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలను కార్యకర్తలకు వివరించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగ పడకుండా కేవలం వారి కార్య కర్తలకే ఏవిధంగా వారు దుర్విని యోగం చేస్తున్నారో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బూత్ కమిటీలదని తెలిపారు. బూత్ స్థాయిలో కార్యకర్తలు ఇంటింటికి తిరి గతంలో టీఆర్ఎస్‌పార్టీ ఇచ్చిన హామీలను ఎంవరకు అమలుచేశారని పూర్తిగా వివరించి కల్వకుంట్ల కుటుంబం చేస్తున్న అవినీతి పాలన భూకబ్జాల పాలన అంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా బీజేపీ ప్రారంభించిన సరళ యాప్‌లో కార్యకర్తలు, బీజేపీ పార్టీ శ్రేయోభిలాషులను యాప్‌లో చేరిపించి నరేంద్రమోడీ పాలనను సామాన్య ప్రజలకు మరింత దగ్గరగా చూపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్.రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి, జిలా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, బూరుగు సురేష్, బోనగిరి కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బీరప్ప, కౌన్సిలర్ హరిశ్చంద్రగుప్త, సర్పంచులు కరుణాకర్‌రెడినడ, మహేందర్‌రెడ్డి, నీల రమేష్‌రాజు, సీనియర్ నాయకులు శశిధర్‌రెడ్డి, గుజ్జుల నారాయణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



పాలకుర్తి, జనవరి7 ప్రభాతవార్త : నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని బీజేపీ నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పి.జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని శివం గార్డెన్‌లో పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బీజేపీ జైత్రయాత్ర పాలకుర్తినుంచే ప్రారంభం అవుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. సిద్ధాంతపరంగా పార్టీ విస్తరణ కొనసాగుతుందని అన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు పెదగానిసోమయ్య, పి.దామోదర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, రాజశేఖర్, రాములు, కర్ర శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, శ్రీమాన్, శ్రీరాములు, మురళి మనోహర్, కోటేశ్వర్, కుమార్, రామ్మోహన్‌రెడ్డి, సోమేశ్, నరేందర్, మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, నాయకులు సంపత్‌కుమార్, సురేష్, ఉపేందర్, రవి, రెడ్డిరాజు, శ్రీనివాస్, శ్రవణ్, రవికుమార్, నిరంజన్, సోమేశ్వర్, హరికృష్ణ, మహేష్, మహేందర్ పాల్గొన్నారు.

## ఆంగ్లంలో రాణిస్తే బంగారు భవిష్యత్



రఘునాథపల్లి, జనవరి7 ప్రభాతవార్త : ఆంగ్లంలో రాణిస్తే బంగారు భవిష్యత్ ఉంటుందని మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి అన్నారు. ఎల్టా ఆంగ్ల భాష టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో 8,9తరగతి విద్యార్థులకు ఆంగ్లభాషపై పోటీలు నిర్వహించారు. పోటీల్లోప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందచేశారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఆంగ్లభాషపై పట్టుసాధిస్తే ప్రపంచంలో ఎక్కడైనా అవలీలగా ప్రతిభను చాటొచ్చన్నారు. మండలస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ వి.నాగరాజు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకంగా నిలిచిన క్రీస్తుజ్యోతి కళాశాల పూర్వ విద్యార్థులు

-వరంగల్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల

- ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : క్రీస్తుజ్యోతి కళాశాలలో చదివిన విద్యార్థులు భావితరాలకు స్ఫూర్తిదాయకమైన ఉన్నత పదవులలో ఉన్నారని వరంగల్ బిషప్ రెవరెండ్ డాక్టర్ ఉడుముల బాల అన్నారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్ గ్రామంలోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సిల్వర్ జూబ్లీలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో గత 25సంవత్సరాలకు సంబంధించిన పూర్వ విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ద్వారా ఆహ్వానం అందించారని, సుమారుగా క్రీస్తుజ్యోతి కళాశాల నుంచి 6300మంది విద్యార్థులు పట్టభద్రులు కాగా, వారిలో అనేకమంది విదేశాలలో స్థిరపడిన కారణంగా శనివారం యాజమాన్యం విద్యార్థుల వృత్తులను గౌరవిస్తూ పలుమార్లు వారితో ఆన్‌లైన్ మీటింగ్ ద్వారా సంభాషించారన్నారు. అనేకమంది క్రీస్తుజ్యోతి కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ మొద



లైన దేశాలలో స్థిరపడ్డారని తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ బిషప్ రెవరెండ్ డాక్టర్ ఉడుముల బాల హాజరై మాట్లాడుతూ తమ యాజమాన్యం ఎల్లప్పుడు సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా విద్యార్థులలోని నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ వచ్చిందని తెలిపారు. భావితరాలకు స్ఫూర్తిదాయకమైన ఉన్నతమైన పదవులలో తమ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్ మాట్లాడుతూ తాము గత 25సంవత్సరాలుగా అంకితభావంతో గ్రామీణ విద్యార్థులకు విద్యను అందించే విధంగా తమను తాము రూపుదిద్దుకుంటున్నామని తెలిపారు. తమ అధ్యాపకుల అనుభవం, అత్యున్నతమైన అర్హతలతో విద్యను బోధిస్తున్నారని తెలిపారు. ప్రతీ పట్టభద్రుడు సమాజానికి సేవలను అందించే విధంగా తమలోని నైపుణ్యాన్ని మెరుగులు దిద్దుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి నిర్వహించిన పరస్పర చర్చ కార్యక్రమం ఈ సమ్మేళనానికే తలమానికంగా నిలిచింది. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులలో తమ అనుభవాలను ఈ కళాశాలతో, అధ్యాపకులతో గల జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి కావాల్సిన సూచనలు అందించారు. అదేవిధంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల పరిసరాలను, అధ్యాపకులను కలవడం ద్వారా తాము చాలా సంతోషంగా ఉన్నామని భావోద్వేగానికి లోనయ్యారు. అందరిలోను మొదటి సంవత్సర పూర్వ విద్యార్థులు బిందు, చందన్, నెల్సన్, జార్జ్‌లు మిగిలిన పూర్వ విద్యార్థులకు, ప్రస్తుత విద్యార్థులకు వారి విలువైన అనుభవాలను పంచుకుని విశేషంగా నిలిచారు. ఈ కార్యక్రమానికి కళాశాల కన్వీనర్ బి.వి.ప్రణయ్, కో- కన్వీనర్ యాకూబ్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనగామ వార్త

## ఆలయ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలి

పాలకుర్తి, జనవరి7 ప్రభాతవార్త : ఆలయ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో దాతలురేపాల సారంగం రాజమ్మల కుమారుడు రేపాల అశోక్ అందించిన బుకింగ్ లడ్డూ ప్రసాదం కొరకు రూ.1.20లక్షలు గల రెండు కౌంటర్లను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఈవో రజనీకుమారిలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కౌంటర్లు అందించిన దాతలను మంత్రి అభినందించారు.



## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి7 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్ అధ్యక్షతన



మండలం లోని చాగల్లు గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు ఆకుల కుమార్, ఛాగల్ సర్పంచ్ పోగుల సారంగపాణి, నాగరబోయిన శ్రీరాములు, ఇనుగాల నరసింహారెడ్డి, కనకం గణేష్, మాదిరెడ్డి రాఘవరెడ్డి, పొన్నం రజితలతో సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ మాట్లాడుతూ కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత పార్టీపై ఉందని ప్రతీ రైతుకు రైతుబంధు, రైతుబీమా ఇచ్చి ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. 200మంది ఓటర్లకు గాను ఒకపార్టీ సీనియర్‌నాయకుడు ఒక మహిళా నాయకురాలు ఒక యువజన నాయకుడు బాధ్యులుగా తీసుకుని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతీ లబ్ధిదారులను కలిసి మాట్లాడాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కనకం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల నర్సింగం, మండల యూత్ అధ్యక్షులు గుండె మల్లేష్, మీదికొండ గ్రామశాఖ ఇన్‌చార్జి జోగుకుమార్, మండల యూత్ ప్రచార కార్యదర్శులు గుండె రంజిత్‌కుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెపూరి కుమారస్వామి, గ్రామ యూత్ అధ్యక్షులు పొన్నరాజేష్, వార్డు సభ్యులు భాస్కుల స్వామి, కందుకూరి సురేష్ పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి7 ప్రభాతవార్త : డివిజన్ కేంద్రంలోని సిరిపురం గార్డెన్‌లో నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ



స్థాయి బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. శనివారం జరిగిన ఈసమావేశంలో వర్చువల్ మీటింగ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా,రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్ మాట్లాడారు. బూత్‌స్థాయి కార్యకర్తలతోనే బీజేపీ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని, ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికికృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం పంపిస్తున్న నిధులను సీఎం కేసీఆర్ స్వాహా చేస్తున్న విషయం ప్రతీ గ్రామంలోని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు వర్చువల్ మీటింగ్ ద్వారా తెలిపారు. బూత్‌స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలు పార్టీలో పెద్దమొత్తంలో సభ్యత్వ నమోదు చేయించాలని సూచనలు చేశారు. సమావేశంలో పాలక్ విట్టపల్లి శ్రీనివాస్, ప్రభారి వేముల అశోక్, వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారి రఘురాం, రాష్ట్రనాయకులు బొజ్జపల్లి సుభాష్, బొక్క ప్రభాకర్, మాదాసు వెంకటేశ్, చిలుక విజయరావు, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కల్వర్టులను తనిఖీ చేసిన ఎస్ఐ రమేష్

మహముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని పెగడపల్లి నుండి యామన్‌పల్లి వరకు గల కల్వర్టులను శనివారం స్థానిక పోలీస్ సిబ్బందితో తనిఖీ చేసినట్లు మహముత్తారం ఎస్ఐ జే.రమేష్ తెలిపారు. మావోయిస్టులు ఎలాంటి ఘాతుకలకు పూనుకోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అనుమానం ఉన్న ప్రదేశాల వద్ద, కల్వర్టుల వద్ద తనిఖీలను చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ తెలిపారు. కావున మారుమూల గ్రామాల్లో మావోయిస్టుల అనుమానాలు, సంచారాలు సమాచారం ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రేగొండ, జనవరి 7, ప్రభాతవార్త



పరకాలలో పనులు ముగించుకొని ఇంటికి వెల్తున్న క్రమంలో సాయంకాలం జయశంకర్ భూపాలపల్లి ప్రధాన రహదారిలో ఆగి ఉన్నటువంటి ట్రాక్టర్ వెనుకాల ఢీ కొట్టుకొని మృతి చెందిన సంఘటన మండలంలోని రామగుండంపల్లి గ్రామానికి చెందిన ముదుతనపల్లి రమేష్(44) ఉదయం అవసర నిమిత్తం కోసం పరకాలకు వెళ్లి పనులు ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో చలివాగు వద్ద ఆగి ఉన్నటువంటి ట్రాక్టర్‌ను ఢీకొట్టి మృతి చెందినట్లు భార్య నిర్మల ఇద్దరు కుమారులు ఉన్నట్లు గ్రామస్థులు అందించిన సమాచారం మేరకు పూర్తి వివరాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మాట తప్పని నేత..

### -గోరికొత్తపల్లి కేంద్రంపై బిఆర్ఎస్ శ్రేణుల హర్షం

రేగొండ, జనవరి 7, ప్రభాతవార్త

ఇటీవల గోరికొత్తపల్లి మండలకేంద్రంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడంపై బిఆర్ఎస్ శ్రేణులలో నూతన ఉత్తేజ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని అతిపెద్ద మండలం అయినటువంటి రేగొండ పరిపాలన సౌలభ్యం కోసం గోరికొత్తపల్లి మండలకేంద్రంగా తీర్చిదిద్దు అన్న మాట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గత కొన్ని సంవత్సరాల క్రితం కార్యకర్తలకు, ప్రజలకు హామీ ఇచ్చి హామీలను నెరవేర్చుకున్నారని బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కుందురుపల్లి ఏఎస్ఆర్ గార్డన్‌లో జరిగిన సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో గండ్ర మాట్లాడారు. గోరికొత్తపల్లి మండలంను ప్రకటించిడం జరిగిందని వెల్లడించారు.

**-మట్టికే సంతోష్ :**
**గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు**



రేగొండ పరిపాలన సౌలభ్యం కోసం గతంలో ఎమ్మెల్యే గండ్ర మండలకేంద్రంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కాగా శనివారం నెరవేరిందని తెలిపారు. గండ్ర సిఎం దగ్గర హామీ తీసుకొని ప్రకటించక ముందు ప్రకటనకు ఎమ్మెల్యే మాట ప్రకారం నిలబెట్టుకున్నారని వ్యక్త పరిచారు.



**-పరిపాలన సౌలభ్యం కొరకు గోరికొత్తపల్లి మండలం : బిఆర్ఎస్ నాయకులు నిజాంపల్లి చింతం కిరణ్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలం అతిపెద్ద మండలంగా ఉండడం వల్ల పరిపాలన సౌలభ్యం కోసం గోరికొత్తపల్లి మండలకేంద్రంగా ప్రకటించడంపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసినట్లు ప్రకటించారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్‌గా వంగల రాజేంద్ర చారి

కాటారం, జనవరి 7, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్‌గా వంగల రాజేంద్ర చారిని నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట జానార్ధన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## సదవి బాధ్యతలు చేపట్టిన నూతన తాసీల్దార్

మల్హార్‌రావు, జనవరి 7, ప్రభాతవార్త



మండల నూతన తాసీల్దార్‌గా పి.శ్రీనివాసన శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నాయబ్ తాసీల్దార్ నగునూరి శ్రీనివాస్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా తాసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ..మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఇక్కడ విధులు నిర్వర్తించి బదిలీపై వెల్తున్న తాసీల్దార్ జివాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆర్ఐ సరిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు

కాటారం, జనవరి 7, ప్రభాతవార్త



మండలంలోని చింతకాని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, మహిళా కమిటీ, ఎస్సీ సెల్ కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ శనివారం తెలిపారు. గ్రామశాఖ అధ్యక్షునిగి నిడిగొండ సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలిగా సౌజన్య, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రేవెల్లి సమ్మయ్యలతో పాటు కార్యవర్గాన్ని నియమించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, చింతకాని సర్పంచ్ ఫిరోజ్‌ఖాన్(బాబా), డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, వీరాపూర్ సర్పంచ్ వేమునూరి రమేష్ రెడ్డి, ఎంపిటీసీ రవీందర్ రావు, సీనీయర్ నాయకులు బాంపెల్లి రాజేందర్, యూత్ నాయకులు కిరణ్, గడవేని దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

కాటారం, జనవరి 7, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజేనయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దాతల నుండి విరాళాల వెలుల్వ కొనసాగుతూనే ఉంది. శనివారం కొట్టె హేందర్, మనోజ్‌లు వారి తండ్రి జ్ఞాపకార్థం రూ.20వేల పదహార్లు అందజేశారు. రంగు సరోజన-బాపు దంపతులు రూ.1లక్ష వేయ్యి 116లు అందజేశారు. బండం బపు కుమారుడు సునీల్ రెడ్డి రూ.10,116లను అందజేసినట్లు తెలిపారు. వారికి ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు వాలువాలతో ఘనంగా సత్కరించారు. కొట్టె శ్రీహరి, కొట్టె ప్రభాకర్, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, కొట్టె శంకరయ్య, తోట వెంకటస్వామి, చీమల రమేష్, పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఆలయ నిర్మాణంకు విరాళాలు

భూపాలపల్లిరూరల్, జనవరి 07, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూర్‌నగర్‌లో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం పట్టణంకు చెందిన దాతలు తమ విరాళాలను శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతికి అందజేశారు. మండలంలోని గుడాడుపల్లి గ్రామానికి చెందిన కల్లెపు మాలతిసంపత్‌రావు రూ. 100116లను, పట్టణంలోని హనుమాన్ దేవాలయం ఆలయ కమిటీ ఛైర్మన్ గడ్డంకుమార్‌రెడ్డి రూ. 50 వేలు, జక్కం హరి ప్రసాద్ రూ. 50 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సిరుప అనిల్, సజ్జనపు స్వామి పాల్గోన్నారు.

## కాటారం తహాశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జివాకర్ రెడ్డి


కాటారం, జనవరి 7, ప్రభాతవార్త



కాటారం నూతన తహాశీల్దార్‌గా లక్కాకుల జివాకర్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు తహాశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన తిప్పర్తి శ్రీనివాసరావు కలెక్టర్ కార్యాలయ సూపరిండెంట్‌గా బదిలీ అయ్యారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. భూసమస్యలపై న్యాయబద్ధంగా సమస్యల పరిష్కరానికి కృసి చేస్తానని, కావున ప్రజలందరూ సహకరించి సమస్యలు పరిష్కరించకునే విధంగా ఉండాలని వారు కోరారు.

## విజేతలుగా నిలిచిన వారికి సర్టిఫికెట్ల అందజేత

మహముత్తారం, జనవరి 7, ప్రభాతవార్త



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యూకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(టిస్‌సిఇర్‌జి) భారతి ఫౌండేషన్‌తో మండల స్థాయిలో శనివారం సెల్ఫ్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిని వారికి మండల విద్యాధికారి దేవా నాయక్ సర్గిఫికెట్స్‌ను అందజేసినట్లు మండల కో-ఆర్డినేటర్ ఎ.రాజు తెలిపారు. విజేతలుగా నిలిచిన వారిలో సెల్ఫ్ విజార్డ్‌లో మోడల్ పాఠశాల నుండి టి సాహిలోలిత(ప్రథమ బహుమతి) కేజీబీవి పాఠశాల నుండి యు విద్యశ్రీ(ద్వితీయ బహుమతి) నిలిచినట్లు పేర్కొన్నారు. పోటీలలో హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు హెచ్ దేవ్‌సింగ్, మండలంలోపి వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు డి బాలరాజు, వై రవీందర్, సిహెచ్ సోమేశ్వరి, ఈశ్వనాథ్, తేజస్విని పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఎన్నికలెప్పుడొచ్చినా ఎగిరేది కాంగ్రెస్ జండాయే

## కార్యకర్తల సమావేశంలో జీఎస్సార్

*భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎగిరేది కాంగ్రెస్ జండానే అని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ అద్యక్షతన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజులలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించటంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలకుల వైఖరితో పేద మద్య తరగతి ప్రజలు సైతం బతకలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలక ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు.



ఎనిమిదేళ్ల పాలనలో కేంద్రంలో మోడి ప్రభుత్వం, రాష్ట్రంలో కేసిఆర్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ఆరోపించారు. దేశానికి దశాదిశ నిర్దేశించే నాయకుడు బలమైన నాయకుడు రాహుల్‌గాంధీ మాత్రమే అని, తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి తక్కుతుందని అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు వెంపటి భువనసుందర్, ఐఎన్‌టియుసి నాయకులు పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, బుర్ర కోమురయ్య, బట్టు కర్ణాకర్, గురిజాల రవి, మహేందర్, కిషోర్‌రెడ్డి, చరణ్, అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, బండి తిరుపతి, తోట రంజిత్, సురేష్, దుర్గేష్‌లతో పాలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలండర్‌ను విడుదల చేసిన ఎంఎల్ఎ

*భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త*



పిఆర్‌టియు తెలంగాణ నూతన సంవత్సర క్యాలండర్‌ను శనివారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అద్యక్షుడు రాచర్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్; జిల్లా సహాద్యక్షుడు మంద రమేష్, ఉపాద్యక్షుడు బండారి కుమారస్వామి, కార్యదర్శి కురుసం అశోక్, శ్రవన్ పాల్గొన్నారు.

## ఏఐటియుసి పోరాట ఫలితంగా మెరుగైన వేతన ఒప్పందం

*భూపాలపల్లి, జనవరి 07, ప్రభాతవార్త*



ఏఐటియుసి చేసిన పోరాటాల ఫలితంగా దేశంలోని బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం అమలు జరిగిందని భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో రమేష్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గని కార్మికుల పట్ల నిర్లక్ష్య దోరణి అవలంబిస్తుందని కేవలం 3శాతం వేతన పెంపుకు మాత్రమే మొగ్గు చూపిన క్రమంలో జాతీయ కార్మిక సంఘాలు ఏడు సార్లు సమావేశాల్లో పాల్గొన్నప్పటికి ఫలితం లేదని గుర్తించి ఈనెల 3న జరిగిన సమావేశంలో పాల్గొన్న నాయకులు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి 19 శాతం సాధించటం జరిగిందని అన్నారు. అవగాహన లేని కొన్ని సంఘాలకు చెందిన నాయకులు వేజ్‌బోర్డు గురించి మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులపై నిజమైన ప్రేమ ఉంటే ఎంపిలను వేతనాల పెంపు విషయంలో నిలదీయలేదని అన్నారు. ఫిట్ సెక్రటరి శ్రీనివాస్, నాయకులు చంద్రమౌళి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, సారయ్య, వెంకటేశ్వర్లు, మూర్తి, గోవర్ధన్, కృష్ణ, గణేష్, బాలాజీ, రమేష్, శ్రీను, రాంబాబు, శ్రీనివాస్, నర్సింహ, దేశ్య పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

*భూపాలపల్లిరూరల్, జనవరి 07, ప్రభాతవార్త*



క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కౌన్సిలర్ బానోతు రజిత జుమ్ములాల్ అన్నారు. శనివారం పూర్వ స్నేహితుల ఆద్వర్యంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తుండగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేశాలపల్లి నుండి భూపాలపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లట్ట రాజబాబు, సామంతుల శ్యాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

*దేవరుప్పుల, జనవరి7 ప్రభాతవార్త :*

మండలంలోని శ్రీవానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పలు అభివృద్ధి కార్యక్రమాలపై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వాల్మీకి రామాలయం, బమ్మెర పోతన సమాధిని చెన్నూరులోని త్రికుటాలయం, దేవరుప్పులలోని శ్రీవానకొండయ్య లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని కడవెండి శివారులో శ్రీవానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో రూ.1.60కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్‌రామ్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, వివిధ శాఖల అధికారులు, ఎండోమెంట్ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల తహశీల్దార్‌గా సమ్మయ్య బాధ్యతల స్వీకరణ

*చిట్యాల, జనవరి 7, ప్రభాతవార్త*



చిట్యాల తహశీల్దార్‌గా సరిగోమ్ముల సమ్మయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. జిల్లాలోని తహశీల్దార్‌లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసిన విషయం విధితమే. కాగా కలెక్టర్ కార్యాలయంలో డిఏఓగా విధులు నిర్వర్తించిన సమ్మయ్యను చిట్యాల తాసీల్దార్‌గా నియమించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసీల్దార్ సమ్మయ్యను ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

*చిట్యాల, జనవరి 7, ప్రభాతవార్త*

ప్రమావశాత్తు విద్యుత్ షాక్ తగిలి మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన పార్లపల్లి కుమార్ పాడి గేదె శనివారం మృతి చెందింది. గ్రామ శివారులో మేత కోసం వెల్లుండగా విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సరఫరా ఐ పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈసంఘటనలె తనకు రూ.30వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు కుమార్ తెలిపాడు.

## మానవత్వాన్ని చాటుకున్న శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డా.లోకేష్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం మణుగూరు క్రాస్ రోడ్‌లో శ్రీ మణికంఠ శివగంగ వాటర్ వాహనంకు యాక్సిడెంట్ జరగడంతో వాటర్ వాహనం యొక్క డ్రైవర్ ప్రమాదానికి గురి అయ్యి స్పృహ కోల్పోయి రోడ్డు మీద పడి ఉండడాన్ని అటుగా వస్తున్న శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రమాదానికి గురైన వ్యక్తిని పల్స్, ముక్కు, ఇయర్ బ్లసింగ్‌ను పరిశీలించి వ్యక్తి యొక్క పరిస్థితి బాగానే ఉందని, వైద్యం కొరకు హాస్పిటల్‌కు తరలించాలని సూచించారు. అలాగే 108 వాహనానికి కూడా సమాచారాన్ని అందించారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆటోలో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## విద్యుత్ మీటర్, మోటార్ చోరీపై కేసు నమోదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కన్నాపురం గ్రామపరిధిలో ఉన్న సర్వే నెంబర్ 18/3 పొలంలో ఉన్న సబ్‌మెర్సిబుల్ మోటార్, కరెంటు మీటర్‌ను డిశంబర్ 28వ తేదీ రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగలించారని ఆ పొలంకు సంబంధించిన రైతు బానోతు బావురియా దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వాటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందని రైతు ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై జాయింట్ కలెక్టర్ దృష్టికి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొన్ని రోజులుగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చరవాణి ద్వారా జాయింట్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. రైతులు తీసుకువస్తున్న ధాన్యం మచ్చ వస్తుందని, మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదని అనేక సాకులు పెడుతూ రైతుల వద్ద ధాన్యాన్ని సేకరించడం లేదని, మిల్లర్లు చేస్తున్న చర్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి ఆమె తీసుకువెళ్ళారు. దీంతో జేఈ వెంకటేశ్వరరావు స్పందిస్తూ మిల్లర్లతో మాట్లాడామని, ధాన్యం కొనుగోలులో ఎటువంటి జాప్యం ఉండదని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎవ్వరూ దళారులకు అమ్ముకోవద్దని ఆయన జడ్పీటీసీకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికా కామేష్, కొమ్ము రంజిత్‌కుమార్, పిట్ట శ్రీనివాసరావు, ఎం.శ్రీనుబాబు, మందా హరిబాబు, గోనె ఉపేంద్ర, నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# అంధులకు మార్గదర్శకుడు లూయిస్ బ్రెయిలీ: కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, , ప్రభాతవార్త: అంధత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు లూయిస్ బ్రెయిలీ లిపిని కనుగొని వారికి మార్గదర్శకులుగా నిలిచారని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల సంక్షేమ కార్యాలయంలో జిల్లా సంక్షేమాధికారి నిలోఫర్ అజ్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 214వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ



చిన్నతనంలోనే అంధత్వంతో అనేక కష్టాలను ఎదుర్కొని ఇబ్బందులు పడ్డారనే సంకల్పంతో లిపిని కనుగొని తద్వారా కళ్లలేని దివ్యాంగులకు బాసటగా నిలిచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సమాజంలో ఆత్మస్థైర్యంతో రాణించేందుకు దోహదపడుతుందని, ఇలాంటి కష్టాలలో కూడా ముందుకు సాగడం అభినందనీయమన్నారు. ఇలాంటి వారికి ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తామని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ ఇప్పిస్తామన్నారు. అనంతరం దివ్యాంగులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించాలి :ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్, , ప్రభాతవార్త: మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యం చూపకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన నీరు అందించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారని దానికనుగుణంగా అధికారులు పని చేయాలని, సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు భగీరథ పైపులైన్లు పూర్తి కాని ప్రాంతాలలో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, నాయకులు మార్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్, అధికారులు, పాల్గొన్నారు. అనంతరం శంకర్ నాయక్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జామాండ్లపల్లి మున్నేరు వాగును పరిశీలించారు.

# ఆంగ్ల భాష పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**నందిగామ స్వరూప ప్రథమ బహుమతి**

మరిపెడ, ప్రభాతవార్త : ఈఎల్‌టీఏ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆంగ్ల భాషా నైపుణ్యాలపై జరిగిన (స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్) పోటీలలో మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరిచారు. రెండు విభాగాలకు గాను స్పెల్ విజార్డ్‌లో నందిగామ స్వరూప 49/50 సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతిని పావులూరి సాయివెంకట్ ద్వితీయ స్థానం పొందాడు. మొత్తం నాలుగు



బహుమతులలో మూడింటిని మోడల్ స్కూల్ విద్యార్థులు సాధించడం పట్ల ప్రిన్సిపల్ ఇలియట్ ప్రేమ్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు విద్యతో పాటు, అన్ని రంగాలలో ముందుంగా ఆదర్శంగా



నిలుస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుకు కావాల్సిన అన్ని రకాల శిక్షణ ఇక్కడ లభిస్తుందని అన్నారు. గైడ్ టీచర్‌గా వ్యవహరించిన పీ.దీప్తిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అభినందించారు.

# టిడిపికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేని జగన్ ప్రభుత్వం

నెల్లికుదురు సెంటర్, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సభలకు అనేక ఆటంకాలు కలిగిస్తున్నారని మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు కొండపల్లి రాంచందర్ రావు అన్నారు. శనివారం జిల్లా



కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జి సునీత మంగీలాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతు న్నారని,ఇప్పటివరకు ఇలాంటి ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ వెంకటేశ్వర్లు, సుతారపు వెంకట నారాయణ, శ్రీనివాస్, సుమన్, ఎల్లయ్య, భావ్‌సింగ్, నరేందర్, వెంకన్న, ప్రేమ్ చంద్‌వ్యాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల మాక్ పోలింగ్

మరిపెడ, జనవరి 07, ప్రభాతవార్త: మండలంలోని వీరారం గ్రామంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మాక్ పోలింగ్‌లో పాల్గొని వ్యవహరించిన తీరు ప్రజలందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. స్కూల్ లీడర్లుగా ఇద్దరు, తరగతి విద్యార్థులుగా 10 మంది ఎన్నికలలో పాల్గొన్నారు. పోటీదారులందరికీ గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాలు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. 75 మంది విద్యార్థులు పోలింగ్‌లో పాల్గొని ఒక ఓటు స్కూల్ లీడర్‌కు, మరొక ఓటు తరగతి లీడర్‌కు వేశారు. పలువురు విద్యార్థులు, పోలింగ్ సిబ్బంది అధికారులుగా వ్యవహరించారు. ముందుగా స్కూల్ లీడర్ ఓట్లు లెక్కించగా సౌమ్య అనే విద్యార్థినికి 23 ఓట్లు రాగా, అఖిల్ అనే విద్యార్థికి 52 ఓట్లు రావడంతో 29 ఓట్లతో భారీ విజయం సాధించారు. క్లాస్ లీడర్‌గా 10 మందిలో 5 గురు విద్యార్థులు ఎన్నికయ్యారు. వాస్తవంగా ఎన్నికల్లో గెలిచినంత ఆనందంగా విద్యార్థులు మురిసిపోయారు. ఈ పోలింగ్



ద్వారా విద్యార్థులకు ఎన్నికలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, శ్రీనివాస్, గోపీకృష్ణ, సుకన్య, జానకి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు

కురవి, జనవరి 07, ప్రభాతవార్త: కురవి మండల ఎల్టా ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలను శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొనగా విజయం సాధించిన విద్యార్థులకు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వలబోజు సుధాకర్ జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఎల్టా జిల్లా కార్యవర్గ సభ్యులు అనిత, వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బి. వెంకన్న, శ్రీనివాస్, నరేందర్, చైతన్య, రవికుమార్, సుహాసిని, ధర్మ, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఆదర్శ గ్రామాల ఎంపికకు కృషి చేయాలి

మరిపెడ, జనవరి 07, ప్రభాతవార్త:



మండలంలోని 44 గ్రామ పంచాయితీలు ఆదర్శ గ్రామాలు ఎంపికయ్యేందుకు ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు నిరంతరం కృషి చేయాలని మండల పంచాయితీ అధికారి యనమల పూర్ణచందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలతో పాటు గిరిజన తండాలు సంపూర్ణంగా వృద్ధి చెందడానికి 500 జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిందన్నారు. ఆ లక్ష్యానికనుగుణంగా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు గ్రామాలలో సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. మండలంలో సుమారు 5 గ్రామాలు బీమరాజుపల్లి, పురుషోత్తమాయ గూడెం, అబ్బాయిపాలెం, తండ ధర్మారం, ఎల్లంపేట గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా ఎంపికయ్యాయని తెలిపారు.

# స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలు



మహబూబాబాద్ రూరల్, జనవరి 07, ప్రభాతవార్త: ఎల్టా మహబూబాబాద్ మండల ఆధ్వర్యంలో స్టోరీ టెల్లింగ్, స్పెల్ విజార్డ్ పోటీలను శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొనగా విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ధరావత్ మోహన్, ఎల్టా జిల్లా అధ్యక్షులు టి. బ్రహ్మం, లక్ష్మణ్, శ్యామల, సైదులు రెడ్డి, శీబా, సుజాత, ఉప్పలయ్య, అరుంధతి, పాల్గొన్నారు.

# మార్కెట్ హమాలీ కార్మికులు సిఐటియులో చేరిక



మహబూబాబాద్ నెల్లికుదురు సెంటర్, జనవరి 07, ప్రభాతవార్త: హమాలీ కార్మికులకు ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో కూరగాయల మార్కెట్ హమాలీ కార్మికులు సిఐటియులో చేరిన సందర్భంగా పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కార్యదర్శి కుంట ఉపేందర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వాలు హమాలీల శ్రమను దోచుకోవడం తప్ప వారి సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల వెంకన్న, మధు, శ్రీను, సతీష్, నిరంజన్, ఉపేందర్, కృష్ణ, హమాలీ ముఠా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వారంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జనవరి7 (ప్రభాతవార్త):

మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపంలో వెలసిన భూదేవి,శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన వారంతపు సంతను మర్రిగూడెం సర్పంచ్ భూక్యబుజ్జి ముఖ్యఅతిధిగా పాల్గొని ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటిసభ్యులు, సంతనిర్వహకులు తునిగర్ విజయ్,లతో కలిసి ప్రారంభించి ప్రతివారం నిర్వహించనున్న వారంతపు సంతను అమ్మకదారులు, కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా మండల పరిధిలో సంతలేకపోవడంతో గత్యంతరం లేక రైతులు, ప్రజలు సుదూరప్రాంతాలలోని సంతలకు వెళ్ళి వ్యయప్రయాసాలకు లోనై ఇబ్బందులు ఎదుర్కోనే వారని, ఇకనుండి ఇబ్బందులు తొలగనున్నాయని సూచించారు. ప్రతిశనివారం ఆలయ సమీపంలో సంత అందుబాటులో ఉంటుందని ప్రతిఒక్కరు నిత్యవసర, కూరగాయలు, పశువులు, తదితర కొనుగోలు అవసరాలను తీర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ వైస్‌చైర్మన్ బూడిద రాణి, ఆలయకమిటి సభ్యులు మేకల వెంకటేశ్వర్లు, సంత నిర్వహకులు శ్రీసాయిగౌరి జ్యూయలరి వర్క్స్ ప్రొపరేటర్ తునిగర్ విజయ్, వెంకటేష్, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులున్నారు.



# తొర్రూరు వార్త

## మార్కెట్ యార్డు మరమత్తుకు రూ.10లక్షలు

నెల్లికుదురు, జనవరి 7, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న గోదాముల మరమత్తుల నిమిత్తం రూ.10క్షలు మంజూరై, త్వరలో పనులు మొదలు కానున్నట్లు తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కసరబోయిన విజయ్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని మార్కెట్ లోపల పరిసరాల్లో చిన్నచిన్న మొక్కలు, గడ్డిమొదలైనవి పేరుకుపోవడంతో శనివారం మార్కెట్ కార్యదర్శి సాలయ్యతో కలిసి జేసిబి, దోజర్‌లతో తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గోదాములల్లో శిథిలావస్తకు చేరుకున్న రేకులు కురుస్తుండటంతో రైతుల సౌకర్యార్థం వాటికి తక్షణ మరమత్తుకు ప్రభుత్వం టెండర్ పిలిచి టెండర్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వెన్నం మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్ నిర్వహణ



బోనకల్, జనవరి 7, (ప్రభాతవార్త) :

తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్, భారతీ ఫౌండేషన్ సౌజన్యంతో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాన వారి ఆధ్వర్యంలో శనివారం బోనకల్ మండల స్థాయిలో ఈఎల్‌టీఏ మండల కన్వీనర్ కె శ్రీనివాసరావు, కో కన్వీనర్ శ్రీహరి, శంకర్‌ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ రావినూతల లో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చలపతిరావు పాల్గొని పిల్లలందరూ ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించేందుకు ప్రయత్నం చేయలని, అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కాంపిటేషన్‌లో విజేతలుగా స్పెల్ విజార్డ్‌లో ప్రథమ స్థానం బి రాహుల్ ఇంగ్లీష్ మీడియం 9వ తరగతి జడ్పీఎస్ఎస్ ఆళ్ళపాడు , ద్వితీయ స్థానం ఆర్ రిత్విక 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం జడ్పీఎస్ఎస్ జానకిపురం, స్టోరీ టెల్లింగ్ విభాగంలో ప్రథమ స్థానం ఎన్ ప్రణవి 8వ తరగతి తెలుగు మీడియం జడ్పీఎస్ఎస్ మోటమర్రి, ద్వితీయ స్థానం పి శ్రీవల్లి 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం జడ్పీఎస్ఎస్ రావినూతల విద్యార్థులు విజయం సాధించి ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే కాంపిటీషన్‌కు అర్హత సాధించారు. వీరికి మెమెంటోస్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రత్నకుమారి, జానకిపురం స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ హరిప్రసాద్, రావినూతల పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాసరావు,అలాగే ఇంగ్లీషన ఉపాధ్యాయులైన బాలస్వామి, ముంతాజ్, పుష్పవల్లి, సీహెచ్ వెంకటేశ్వర్లు, సునీత, రోజా, జానకమ్మ, రత్నకుమారి, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

## పర్ణశాలలో స్వామివారి పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్ర పునర్వసు నక్షత్రం రోజున పర్ణశాలలో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఉత్సవమూర్తులను ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా శ్రీసీతారామచం ద్రస్వామివారి పునర్వసు కళ్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. పర్ణశాలకు విచ్చేసిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులతో పాటు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అనంత రం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నమ్మాళ్వారుల పరంపదోత్సవ కార్యక్రమం పర్ణశాల దేవాలయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా నమ్మాళ్వారుల వారి పరంపదోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇరామాన్ సూక్తంతో పర్ణశాల దేవాలయంలో వైకుంఠ అధ్యయనోత్సవ కార్యక్రమాలు పరిసమాప్తమైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి 22వ పాశురాన్ని విన్నవించారు. ఈ నెల 14వ తేదీన ధనుర్మాస పూర్తి కానుండ దంతో 11వ తారీఖున స్వామివారికి కూడారై మహోత్సవాలు, 14వ తేదీన గోదాకళ్యాణం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



బయ్యారం, జనవరి 7, (ప్రభాతవార్త) :

టిఎస్‌టిటిఎఫ్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బయ్యారం ఎస్సై రమాదేవి శనివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రవీందర్‌నాయక్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బిచ్చునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న, రాష్ట్ర నాయకులు రాంబాబు, మండల అధ్యక్షులు భద్రు నాయక్‌ప్రధాన కార్యదర్శి గుగులోతు రామారావు,భాస్కర్, రాజు, శంకర్, బావ్‌సింగ్, శ్రీను, బి.రామారావు, వెంకన్నజిపిఎస్ శ్రీను, రవీందర్, మూడ్ బాలాజీ, రాజు, సురేష్, రవి, కుమారి, అరుణ, తారాబాయ్, తదితరులు పాల్గొన్నారు.

## 317జీఓను వెంటనే రద్దు చేయాలి



గార్ల, జనవరి7 (ప్రభాతవార్త):

రాష్ట్రప్రభుత్వం 317జీఓను విడుదల చేసి ఉపాధ్యాయులని ఇబ్బందులకు గురిచేసి నేటికి సంవత్సరం కావస్తుందని తక్షణం జీఓను రద్దుకు పూనుకోవాలని బాధిత ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో 317జీఓను రద్దుచేయాలని కోరుతు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఇప్పటికైనా ప్రభుత్వం సమాలోచనలు చేసి జీఓను రద్దుచేసి స్థానికతను కోల్పోయిన వారికి స్థానికతను కల్పించాలని, 13జిల్లాల స్పౌస్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయులు బి.రాజేశ్వరీ, మంజుల, డి.స్వర్ణలత, సురేందర్‌రెడ్డి, వెంకటరమణ, సుబ్బారావు, మురళి, తదితరులున్నారు. పిఆర్‌టియు మండల అధ్యక్షులు చింతనిప్పు రమేష్, యుటిఎఫ్ మండల బాధ్యులు భాస్కర్, పిజిహెచ్ఎం శ్రీనివాస్, రమేష్, లు సంఘీభావం తెలిపి జీఓను రద్దుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

సారపాక, (ప్రభాతవార్త):

రోటరీ క్లబ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో సారపాక గాంధినగర్‌లోని శ్రీ సత్యసాయి మోడల్ స్కూల్, మునలమాడుగులోని ఎంపిపి స్కూల్, బూర్గంపహాడ్‌లోని జెడ్‌పిజిహెచ్ఎస్ పాఠశాలలో మా ఈన్‌టి హాస్పిటల్ వారిచే శనివారం ఉచిత ఈన్‌టి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ ఘోష్ మాట్లాడుతూ.. రోటరీ సేవలో భాగంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 400ల మంది విద్యార్థులకు ఉచిత ఈఎన్‌టి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టీఎస్ భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి టి.విజయ్‌కుమార్, మృతాసింధు, షేక్‌బాషా, సుధాకర్‌రెడ్డి, సాయిరామ్, సూర్యనారాయణ, కిషోర్, మర్దనా శ్రీను, కథర్ వలీ, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



నర్సింహులపేట, జనవరి 7, (ప్రభాతవార్త)

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తహశీల్దార్ వివేక్ విద్యార్థులకు సూచించారు. శనివాం మోడల్‌స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ అండ్ ట్రైనింగ్ భారతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన మండల స్థాయి స్టోరీ టెల్లింగ్ స్పెల్ విజార్డు ఆంగ్ల పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి జన్మనిచ్చిన తల్లితండ్రులు విద్యాబోధన చేసిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనంద్ బాబు, ఆంగ్ల ఉపాధ్యాయులు రవి, డేనియల్, మమత, నవీన్,శైలజ పాల్గొన్నారు.

## కేసిఆర్ ఇంటికే ఉద్యోగాలొచ్చాయ్ : మాజీ ఎంపి రమేష్



నర్సింహులపేట, జనవరి 7, (ప్రభాతవార్త)

ఇంటికో ఉద్యోగం రాలేదు కానీ, కేసిఆర్ ఇంటికే ఉద్యోగాలొచ్చాయని ఆదిలాబాద్ మాజీ ఎంపి రమేష్ రాథోడ్ తీవ్రంగా విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన బిజెపి డోర్నకల్ నియోజకవర్గ స్థాయి పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతూ.. బిజెపి కార్యకర్తలు కష్టపడి పనిచేస్తేనే పదువులు దక్కుతాయని బాధ్యతగా పనిచేస్తే రాబోవు ఎన్నికల్లో విజయం సాధించవచ్చునన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో 256 బూత్ కమిటీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ హామీలను నేరవేర్చలేదని దుయ్యబట్టారు. రాబోవు ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలుగూరి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ ఇంచార్జీ లక్ష్మన్ నాయక్, కన్వీనర్ పూర్ణచందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, దంతాలపెల్లి, మరిపెడ, చిన్నగూడురు, కురవి మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ సంస్థ ద్వారా న్యాయం చేయండి

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

తమ సమస్యలను గ్రానైట్ సంస్థ దృష్టికి తీసుకువెళ్లి తమకు తగిన న్యాయం జరిగేలా చూడాలని తీగలవేణి మిడ్‌వెస్ట్ గ్రానైట్ సంస్థకు చెందిన పలువురు సిబ్బంది, కార్మికులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు తీగలవేణి ఎంపిటిసి సభ్యుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డికి శనివారం వీరు వినతిపత్రం అందజేసారు. గ్రానైట్ సంస్థలో గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న 20 మంది కార్మికులు, వివిధ హోదాల ఉద్యోగులు వాసుదేవరెడ్డిని కలిసి తమ సమస్యలు వివరించారు. తమ న్యాయమైన కోర్కెలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోకుండా సంస్థలోని కొందరు ఉన్నత ఉద్యోగులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. తమ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసకువెళ్లి వాటి పరిష్కారం దిశగా ప్రయత్నించాలని ఎంపిటిసి సభ్యుడు వాసుదేవరెడ్డికి ఇచ్చిన



వినతిపత్రంలో కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపిటిసి తాను స్వారీ యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కావటి లక్ష్మణ్, బొమ్మగాని వెంకన్న, జినుక ఉప్పలయ్య, దారావత్ శత్రు,

# మా డిజిటల్ కీస్ మాకిప్పించండి

**పోలీసులకు సర్పంచ్‌ల ఫిర్యాదు**

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

గ్రామపంచాయతీలకు కేంద్రం నుండి విడుదలైన నిధుల వినియోగానికి సంబంధించి అధికారుల వద్ద ఉన్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సంతకాల డిజిటల్ కీసను వెంటనే గ్రామపంచాయతీలకు అందజేసే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ దిలీప్‌కు వినతిపత్రం అందజేసారు. కేంద్రం నుండి విడుదలయ్యే 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సంబంధించి బ్యాంకు ఖాతాల డిజిటల్ కీలను ఎంపిడిఓ, ఎంపిఓలు తమ వద్దనే ఉంచుకొని తమకు తెలియకుండా వారే చెక్కులు జారీ చేస్తున్నారని వినతిపత్రంలో ఆరోపించారు. ఈ విషయంలో విచారణ జరిపి గ్రామ పంచాయతీల యొక్క డిజిట్ కీలను , టోకెన్లను



వెంటనే గ్రామ పంచాయతీలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్‌లు సపావట్ రాజు, బాలునాయక్, పూనెం యాకయ్యలతో పాటు వేరే పంచాయతీల సర్పంచ్‌ల పక్షాన వారి ప్రతినిధులు కట్ల విష్ణు, రమేష్, సురేష్, చరణ్‌సింగ్ ఉన్నారు.

# బైండోవర్ ఉల్లంఘించిన ముగ్గురికి జైలు

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష విధించినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ ఎస్.భిక్షపతి తెలిపారు. గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన తప్పట్ల కట్టమ్మ, కొబల్‌తండా శివారు మూడు గుడిసెలతండాకు చెందిన బోడ రజిత, భూక్య హనుమలు నాటు సారా, నల్లబెల్లం అమ్ముతూ గతంలో పట్టుపడగా కేసులు నమోదు చేసి గూడూరు తహసిల్దార్ ముందు బైండోవర్ చేసినప్పటికీ తిరిగి నాటుసారా, నల్లబెల్లం అమ్ముతూ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించారని సిఐ తెలిపారు. ఈమేరకు బైండోవర్ ఉల్లంఘన నియమాల క్రితం శనివారం తిరిగి ఈ ముగ్గురిని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ ముందు హాజరు పరచగా వారికి జైలు శిక్ష విధుస్తూ ఉత్తర్వులు జారీ చేసారని, ముగ్గురిని ఖమ్మం జిల్లా జైలుకు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు.

# హాస్టల్ వార్డెన్లు అందుబాటులో ఉండాలి

గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

హాస్టళ్లలో వార్డెన్లు అందుబాటులో ఉంటూ విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోతు రవీందర్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్‌లు కోరారు. గూడూరులోని పలు సంక్షేమ వసతిగృహాలను శనివారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడినట్లు తెలిపారు. కొందరు వార్డెన్లు వసతిగృహాల్లో అందుబాటులో ఉండకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసునమోదు



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి7 ప్రభాతవార్త : పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ. సంతోష్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం స్టేషన్ ఘన్‌పూర్ జనగామ హైవేలో రాఘవాపూర్ గ్రామ సమీపాన స్పీడ్‌లేజర్‌గన్ డ్యూటీ చేస్తున్నాడు. ఉదయం సమయంలో నిందితులు భూపాలపల్లి జిల్లా చెల్పూర్ మండలానికిచెందిన రేపాకుల శ్రీనివాస్, నడిగూడెం మండలానికి చెందిన నేర్ల సురేందర్‌లు చెల్పూర్‌లో జెన్కోలోవిధులు నిర్వహిస్తున్నారు. వీరిద్దరుతమకారులో హైదరాబాద్ వెళ్లుతుండగా కానిస్టేబుల్ స్పీడ్‌గన్ ద్వారా స్పీడ్ ఎక్కువగా ఉన్న వెహికిల్స్ స్పీడ్‌ని తీస్తుండగా వెహికల్ ఆపి కానిస్టేబుల్‌ను తిట్టి రోడ్డుపై వెళ్లే వాహనాలు ఆపి కానిస్టేబుల్ యొక్క విధులకు ఆటంకం కలిగించడం జరిగిందని, కానిస్టేబుల్ సంతోష్ ఇచ్చిన దరఖాస్తు మేరకు వీరిద్దరిపై కేసునమోదు చేయడం జరిగిందని సీఐ రాఘవేందర్ తెలిపారు. వాహనదారులు ఎవరైనా పోలీస్‌విధులకు ఆటంకం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

# వంద యూనిట్ల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి7 ప్రభాతవార్త :

నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని పోల్‌టు పోల్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా ఎస్సీ, ఎస్టీకాలనీలో సీజీఎం అశోక్‌కుమార్ ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా 95శాతం మీటర్ ఉన్నవారిని గుర్తించి వారివద్దనుంచి కులధ్రువీకరణ పత్రాలను తీసుకోవడం జరిగింది. విద్యుత్ వరంగా ప్రభుత్వం ద్వారా పొందే వందయూనిట్ల సబ్సిడీని ఎస్సీ,ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగాన్ని మీటర్ల ద్వారానే వాడాలని సంస్థను లాభాల్లో నడిపించాలన్నారు. ఎన్‌పిడిసిఎల్ సంస్థ కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి సిఎండి అన్నమనేని గోపాల్‌రావుకు మంచి పేరు తీసుకరావాలని సిబ్బందికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో



ఏడీఈ సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్‌కుమార్, చంద్రమోహన్, రమేష్, విశ్వసాహితి, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.




# ఆంగ్లభాష పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు



గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్, స్పెల్లింగ్ విజార్డ్ మండలస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గూడూరు కాంప్లెక్స్ హెచ్‌ఎం పొడెం కాంతారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈమేరకు శనివారం గూడూరు బాలుర ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంగ్లీష్ స్టోరీ టెల్లింగ్‌లో అయోధ్యాపురం హైస్కూల్ విద్యార్థి బానోతు నవీన్‌కుమార్ ప్రథమ, గూడూరు బాయ్స్ హైస్కూల్ విద్యార్థి ఎం.హిమబిందు, స్పెల్ విజార్డ్ పోటీలో గూడూరు హైస్కూల్‌కు చెందిన జి.రేవంత్ ప్రథమ, డి.దేవేందర్ ద్వితీయ స్థానాల్లో నిలిచారని అసోసియేషన్ మండల కన్వీనర్ డాక్టర్ పులుసం సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా ప్రతినిధులు పంతని సాంబయ్య, శరత్‌బాబు, కల్పనదేవి, శ్రీదేవి, రమాదేవి, శ్రీనివాస్, శ్రీధర్, కళ్యాణి, నర్సయ్య పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత



గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త

మతిస్థిమితం కోల్పోయి గత కొన్ని రోజులుగా ఓ బస్ షెల్టర్‌లో ఉంటున్న మహిళను ఆసుపత్రికి తరలించి ఆ తర్వాత అక్కడి నుండి ఆమెను ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జగన్నాయకులగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న బస్‌షెల్టర్‌లో గత కొన్ని రోజులుగా తిండితిప్పలు లేకుండా ఉంటున్న ఓ మతి స్థిమితంలేని మహిళ గురించి సోషల్ మీడియా ద్వారా శనివారం తెలుసుకున్న గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ వెంటనే తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అప్పరాజుపల్లి పంచాయతి సిబ్బంది, సర్పంచ్ సహకారంతో ఆమెకు భోజనం తినిపించి ఆటోలో ఆమెను గూడూరు సిహెచ్‌సికి తరలించి చికిత్స చేయించారు. కాగా ఈ మహిళ నెక్కొండ మండలం తోపనపల్లి వాసిగా పోలీసుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని, ఆ తర్వాత పోలీసుల సహకారంతో మహిళను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు.

# చారిత్రక ప్రసిద్ధ ఆలయాల పర్యాటక క్షేత్రంగా పాలకుర్తి

## కాకతీయుల కళా విశిష్టతకు పూర్వ వైభవం... మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, జనవరి7 ప్రభాతవార్త:**

చారిత్రక ప్రసిద్ధిచెందిన ఆలయాల పర్యటక కేంద్రంగా పాలకుర్తిని అన్నిరంగాలలో తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని పాలకుర్తి, బమ్మెర వల్మిడి, చెన్నూరులోని ఆలయాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పర్యాటకశాఖ అధికారులతో కలిసి పాలకుర్తిలోని స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, మొట్టమొదటి గద్య రచయిత, ఆదికవి పాల్కురికి సోమనాథుడు పోతన పుట్టిన బమ్మెర, వల్మిడి గ్రామాలలో క్రీస్తుశకం 9,10వ శతాబ్దాలలో కళ్యాణ, చాళుక్యులు నిర్మించిన అతివిశిష్టమైన త్రికుతాలయంగా చెన్నూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంను సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురై, శిథిలావస్థకు చేరుకుని ఉనికి కనుమరుగవుతున్న క్రమంలోకాకతీయుల కళా విశిష్టతను కాపాడేందుకు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి దాదాపు 50కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు విడుదల చేయించి వాటిపరిరక్షణ పనులు చేపడుతున్నారని చెప్పారు. పాల్కురికి సోమనాథుడి విగ్రహం ప్రతిష్టించడంతోపాటు టూరిజం హరిత హోటల్‌ను 25కోట్లతో నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. బమ్మెరలో 22అడుగుల పోతన విగ్రహం తయారు చేస్తున్నామని వల్మిడిలో వాల్మీకి విగ్రహం శ్రీరామ నవమి మహాశివరాత్రి రోజున సోమనాథుడి ప్రారంభం చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయాల్లో పండగ వాతావరణం తీసుకొస్తామని తెలిపారు. నాలుగునెలల్లో అన్ని ఆలయాలకు పూర్వ వైభవం తీసుకవచ్చి సీఎం కేసీఆర్‌తో ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. పాలకుర్తి ప్రాంత అభివృద్ధికి అన్నిచర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బాసర తరహాలో బమ్మెరలో విద్యాబ్యాసం జరిగేందుకు టూరిజం శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరు ముందుకు రావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ప్రొఫెసర్ పాండురంగారావు, టూరిజం ఎండి మనోహర్‌రావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.





# పాఖాలయేటి చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు



**గార్ల, జనవరి7 ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణాశాఖ జిల్లా అధికారులు ఈఈ తానేశ్వర్, డిఈ రాజేందర్, ఏఈ అనిల్ బృందం శనివారం మండల పరిధి రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాం పరిసరాలను సందర్శించి పరిశీలించారు.

ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు చెక్‌డ్యాం పరిసర ప్రాంతాలను, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అనువుగా ఉండే ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, సంబందిత నివేధికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు. బ్రిడ్జినిర్మాణ సాధనకమిటి కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కందునూరి ఈశ్వరలింగం, గుండా వెంకటరెడ్డి, ఆడెపు వెంకటేశ్వర్లు, మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు,లు అధికారులకు సమీపం ప్రాంతాల ప్రజల ఇబ్బందులను వివరించారు. ప్రతియేటా వర్షాకాలంలో వరదనీటి ప్రవాహంతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో రాకపోకలు బంద్‌కావడం గార్లతో సంబందాలు తెగిపోతాయని, అత్యవస పరిస్థితులు ఏర్పడి యేండ్ల తరబడి నుండి అవస్థలు పడుతున్నారని వివరించారు. సత్వరమే నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేలా కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ధనియాకుల రామారావు, పోతుల నర్సింహరావు, తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి

## మంత్రి సబితా ఇందారెడ్డి

**నర్సంపేట, జనవరి 7, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భలోపేతానికి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. మండలంలోని మహేశ్వరం శ్రీగురుకుల పాఠశాల శనివారం స్వర్ణోత్స వాలు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రైవేటు విద్యాలయంగా ఏర్పడి 50 వసంతాలు పూర్తి చేసుకొని ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన గురుకుల పాఠశాల కరస్పాండెంట్ మోతె సమ్మిరెడ్డి కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రైవేటు విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ విద్యను కొనసాగించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నాడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కేజీ టూ పీజీ విద్యావిధానంలో భాగంగా రాష్ట్రంలో శ్రీ గురుకుల పాఠశాలలు 1150 జూనియర్ గురుకుల పాఠశాలలు, 85 డిగ్రీ గురుకులాలు అదేవిధంగా పీజీ, సహాయ కళాశాలలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు సైతం మెడిసిన్ ఇంజనీరింగ్‌లు చదివి ఎంతో ప్రావిణ్యత పొందుతున్నారన్నారు. ప్రపంచ దేశాలలో తెలంగాణ విద్యార్థులు తమ ప్రాముఖ్యతను సంతరించుకోవాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. శ్రీగురుకులంలో చదివి సుమారు 33 దేశాల్లో ఆయా రంగాల్లో జీవనం కొనసాగిస్తూ ఆర్థికంగా ఎదిగిన విద్యార్థులు గ్రామీణ ప్రాంత విద్యకు సహకరిస్తునే శ్రీగురుకులంలో చదివి నిరుపేదలుగా ఉన్న వారిని కూడా ఆదుకోవాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో గట్టి సంకల్పంతో ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు. విద్య నేర్పిన గురువులను కన్న తల్లిదండ్రులను పుట్టిన ఊరును మరువకూడదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్లుగా విద్యను భోదిస్తూ ఎంతో మందిని మేదావులుగా తీర్చిద్దిన శ్రీగురుకులంలో ఆపూర్వ గట్టాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. ఆర్థిక లాభాపేక్షే ద్యేయంగా కొనసాగుతున్న విద్య బోధనకు విరుద్ధంగా సమ్మిరెడ్డి విద్యార్థులకు నాణ్యమైన ద్యేయంగా లాభాపేక్షకు పోకుండా ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిద్ది తన విద్య దానాన్ని



దాతృత్వంగా నిలపడం గొప్పతనమన్నారు. నర్సంపేట డివిజన్‌లో 56 విద్యాసంస్థలు వెలిసాయని నాలుగేళ్లలో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉంచామని ముఖ్యంగా గోదావరి తల్లి నీళ్లను నర్సంపేట ప్రాంతానికి తరళించామని ఇది తాను చేసుకున్న గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతె సమ్మిరెడ్డితో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు

# ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేస్తాం



**భూపాలపల్లిరూరల్, జనవరి 07, ప్రభాతవార్త**

జిల్లాలో అర్హత కలిగిన భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందేలా పకడ్బందిగా చర్యలు చేపట్టామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో భూసేకరణపై గ్రామసభ నిర్వహించగా స్థానిక ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2015 నుండి పెండింగ్‌లో ఉన్న గడ్డిగానిపల్లి ప్రాంత ప్రజల సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

గడ్డిగానిపల్లి గ్రామంలో సర్వే నిర్వహించి భూనిర్వాసితులను గుర్తిస్తామని ప్రతి అర్హులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందిస్తామని అన్నారు. గ్రామంలో నివసించే నివాస ప్రాంతాల భూములకు, వ్యవసాయ భూమి విలువ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఇండ్లు, చెట్లు, బోర్లు ఇతర నిర్మాణాలకు సైతం నష్టపరిహారం చెల్లిస్తామని వివరించారు.

ప్రతి పీడిఎఫ్ కుటుంబానికి 7.5 లక్షల నష్టపరిహారంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద కాలనీ నిర్మించి మౌళిక సదూపాయాలను కల్పించటం జరుగుతుందని అన్నారు. సింగరేణి, జెన్‌కో నిర్వాసితుల సమస్యల విషయంలో కలెక్టర్ చొరవ చూపి వారికి నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించుటకు కృషి చేయటం పట్ల ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, ఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఎండి ఇక్బాల్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యువనోత్సవాలకు

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :**

జిల్లా యువజన సర్వీసుల శాఖ వారి ఆధ్వర్యంలో యువతలోని కళలను ప్రోత్సహించుటకు, వారిలో దాగివున్న కళాప్రావీణ్యతను, సాంస్కృతిక నైపుణ్యాన్ని వెలికితీయుటకు గాను జిల్లాస్థాయిలో యువజన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.

అందులో ఆర్ట్స్ కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రూప్ జానపద గేయాల పోటీలలో ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికైనారు. బీకాం నుంచి నవీన్ సతీష్‌నాయక్, విజయలక్ష్మి, పావని, నాగరాజు, మీనా, వెంకటేశ్, కృష్ణలను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెర్ బన్నఐలయ్య అభినందించి జిల్లాస్థాయి మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎంపిక కాబడ్డ విద్యార్థులు రాష్ట్రస్థాయిలోని హైదరాబాద్‌లో జరిగేటువంటి యువజన ఉత్సవాల పోటీలోల పాల్గొంటారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ హనుమంతు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, జె.చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.